Regd. No. H/NL 18 ఏడిప్రతి 40 పైసలు శుక్రవారం 13-12-74

"ఆల్‌విటాల్"
నరముల పటుత్వము, రక్తపుష్టి
తీర్ణశక్తి కలిగింది మాతనతేజస్సు
నొసంగును
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12.00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.
వి. యన్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

శ్రీకాళహస్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

నెల్లూరు శ్రీ సీతామహల్‌లో
13-12-74 శుక్రవారం నుండి
Fare Well Friend
ఫేర్ వెల్ ఫ్రెండ్
Stg : Charles Bronson,
Alain Delon
నటించిన చిత్రరాజం.
శుక్ర, శని, ఆదివారములు రోజు 4 ఆటలు

ఒకదశాబ్దం తర్వాత రాష్ట్రంలో వినిరల రాజకీయ వాతావరణం

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్ర సమైక్యతకట్ల ప్రజల సదవగాహన పెంపొందించడం, వివిధప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై కృషి, పరిపాలనాభాషగా తెలుగును తాలూకాస్థాయివరకు అన్ని శాఖలలోను ఉపయోగించాలనే ఉత్తర్వులు అమలు చేయడమే తన ప్రభుత్వం సాధించిన విషయాలుగా ముఖ్యమంత్రి వెంగళరావు వినమ్రతతో పేర్కొన్నారు.. రాబోయే ఉగాదికి జరిపే ప్రపంచ తెలుగు మహాసభ కూడా ఆ జాబితాలో చేర్చేరు.

నిజానికి ఐదు సంవత్సరాలలో ఆయన నాయకత్వాన రాష్ట్రం పాలనా రంగాలలో ముందంజవేసింది. కాని వాటిని ఆయన అతిముఖ్యమయినవిగా తలచలేదు. నాగార్జునసాగర్ ఆయకట్టును పెంచడానికి కేంద్రసహాయం, ఇతర ప్రాజెక్టులకోసం ప్రణాళిక వ్యయం మొదలయినవి ప్రభుత్వ సామాన్య కార్యకలాపాల క్రింద ఆయన ఖర్చుపెట్టేసి. ఎంతో కొంత మేరకు మంత్రివర్గమేకాక ఏ ప్రభుత్వం అయినా యీ పనులు చేయాల్సిందేకదా! అందుకని యీ ఏడాది కాము చేసిన కార్యక్రమాలలో వీటిని ప్రముఖమయినవిగా ముఖ్యమంత్రి వరిగణించకపోవడం విశేషమే.

ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహించిన వప్పుడుగాని ప్రభుత్వానికి ప్రజలపై ఆగ్రహించే హక్కులేదు అని అభినవ రాజకుడు బహదూర్ తమకు ఉపదేశించినట్లు కేంద్రదేయి వ్యవహారాల మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ సన్మానసభలో చెప్పారు. అంటే ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో జరిగిన ఉద్యమాల అనంతరం తమ మంత్రివర్గంపట్ల ప్రజల ప్రసన్నులుకావడం, రాష్ట్రసమైక్యతా పరిరక్షణకు రాష్ట్ర, కేంద్ర నాయకులు చేస్తున్న కృషిని వారు సద్భావంతో హర్షించడం గణనీయమైనదిగా పేర్కొనడం సముచితంగా ఉంది. అది తెలుగుజాతి భవిష్యత్తుకు ప్రాముఖ్యమయినది.

—కొరవ 7వ పేజీలో

క్రిస్టమస్-న్యూ ఇయర్ బహుమతులు

నెల్లూరు పూర్ణా బ్రెడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీవారు క్రిస్టమస్ – న్యూయియర్ – నూతన సంవత్సర శుభాకాంక్షలతో
మా అభిమానులకు అందజేయు చక్కని అవకాశము.

పిల్లలను, పెద్దలను ఆకర్షించి, ఆనందింపజేయుటయే మా ప్రత్యేకత.

రుచికి, శుచికి పెట్టినదిపేరు మా పూర్ణా

మీరు కోరిన సైజులలో, అందరికి అనుకూలమైన ధరలతో అందజేయుటయే మా ధ్యేయం. నూతనసంవత్సర సందర్భమున మేము అందజేయు క్రొత్తరకముల కేకులు 400, 800, 1200, 1600, 2000 గ్రాములు సైజులలో దొరుకును.

పేర్లు

1) ఫ్లవర్ బాస్కెట్టు 2) బ్రైబుల్ కేక్ 3) గీతా కేక్ 4) ఆల్‌మండ్ ఫ్రూట్‌కేక్ 5) హాట్ కేక్ 6) పైనాపిల్ కేక్
7) వనసవండు కేక్ 8) ఆటిన్ కేక్ 9) వోవల్ కేక్ 10) ఫ్లవర్ బోవా కేక్ 11) కిస్ కిస్ కేక్ 12) ప్లమ్ కేక్

స్పెషల్ బిస్కెట్టు, ఫ్రూట్ బిస్కెట్టు, క్రైమన్ బిస్కెట్టు, హాస్‌హోల్డు క్రిమ్ బిస్కెట్టు, సాల్టు బిస్కెట్టు, కోకో బిస్కెట్టు, క్యాండినెట్ బిస్కెట్టు
ఫ్లవర్ బిస్కెట్టు, వెనెలా క్రిమ్ బిస్కెట్టు, క్యాషునట్ బిస్కెట్టు, అసార్టెడ్ చిన్న కేకులు, డజను బాక్సులు.

20—12—74 నుండి 5—1—75 వరకు డజను కేకుబాక్సులు కొన్నవారికి ప్రతి డజనుబాక్సుకు ఒక ప్రైజు యివ్వబడును.
అవి అన్నియూ ఈ క్రింది మా స్టాకిస్టులవద్ద లభ్యమగును.

పూర్ణా జనరల్ స్టోర్సు, సుబేదారుపేట – నెల్లూరు.
శ్రీ వెంకటేశ్వర స్టోర్సు, ఆత్మకూరు బస్టాండు – నెల్లూరు
శ్రీనివాసా జనరల్ స్టోర్సు, స్టోన్‌హౌసుపేట – నెల్లూరు.
హోటల్ పూర్ణా, స్టోన్‌హౌసుపేట – నెల్లూరు.
పి. శ్రీనివాసులు (శ్రీరాం ఏర్‌కండిషన్డ్ హాల్) – నెల్లూరు.
పూర్ణా లాడ్జి, ఆర్. ఆర్. వీధి – నెల్లూరు.
వాణీ జనరల్ స్టోర్సు, – నెల్లూరు.
శ్రీనివాస క్యాంటీన్, ట్రంకురోడ్డు – నెల్లూరు.
రాధాకృష్ణా ఫ్యాన్సీ స్టోర్సు, శ్రీనివాస అగ్రహారం – నెల్లూరు.
ధనలక్ష్మి ఫ్యాన్సీ స్టోర్సు, బాలాజినగర్ – నెల్లూరు.
లక్ష్మి వెంకటేశ్వర షో రూమ్, – తిరుపతి.
వి. యన్. శ్రీనివాసులునాయుడు – కాళహస్తి
వెల్‌కం – నాయుడుపేట.
సి. వెంకటేశ్వర్లు – వింజమూరు.
వాణి ఫ్యాన్సీ స్టోర్సు – గూడూరు.
అమరా ఫ్యాన్సీ స్టోర్సు – పొదలకూరు.
వెంకటరమణ జనరల్ స్టోర్సు – ఆత్మకూరు.
వెంకటేశ్వర ఏజన్సీస్ – బుచ్చి.
లక్ష్మి బిస్కెట్ సెంటర్ – కావలి.
యన్. మాలకొండయ్య, యన్. వెంకటేశ్వర్లు – కందుకూరు
ఎన్. దస్తగిరిబాషా – ఉదయగిరి.

గమనిక— మార్కెట్టులో దక్కెర, మైదా (గోధుమపిండి) విపరీతమైన ధరలువుండి. సరుకు సరిగా లభ్యముకాకపోయినను, అధిక విటమినులు కలిగిన పూర్ణా మిల్క్ బ్రెడ్డు పాతధరలకే సప్లయి చేయుదున్నందుకు మొత్తమీ సంతసించుదున్నాము.

ప్రజాభిమానంకోసం ఎల్లప్పుడు ఎదురుచూచు

పూర్ణా బ్రెడ్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ - నెల్లూరు.

ఇండియన్ మెడిసిన్ సేల్సుహౌస్ అండ్ ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్ - విజయవాడ

మాచే తయారుచేయబడుచున్న నెర్వితాల్, రోజాపువ్వ లేహ్యం, సరస, మరియు ఇతర ఆయుర్వేద ఔషధములు, ఇంజక్షనులకు స్టాకిస్టులుగా ఈ దిగువవారిని నియమించినాము.

నెల్లూరు : ది ఆర్యన్ మెడికల్ స్టోర్సు – ట్రంకురోడ్డు.

గూడూరు: లాల్ మెడికల్ స్టోర్సు – బజారువీధి.

సూళ్ళూరుపేట గ్రామపంచాయతి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేట గ్రామపంచాయతీకి ఈ క్రింది తెలిపిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు తే 17-12-74 ది మంగళవారము ఉదయం 11 గంటలవరకు స్వీకరించబడి, అదేరోజు హాజరైన టెండరుదారుల యెదుట ఉదయం 11-30 గంటలకు పరిశీలించబడును.

నెం.	పనిపేరు	ఎస్టిమేటు
1)	రామవయ్యపేటలోని మసీదువీధి (కోర్టువద్దనుండి మశీదు వరకు) రోడ్డు రిపేరు–	రూ 2100–00
2)	నబీసాహెబ్ వీధిలో మెటలు మరియు గ్రావెలరోడ్డు వేయుట–	2000–00
3)	దాళవీధిలో డ్రైను కట్టుట–	3500–00
4)	మార్కెట్టువీధి స్పెషల్ రిపేర్సు గ్రావెలురోడ్డు వేయుట–	1850–00
5)	బస్సుస్టాండుయందు ప్యాచీలు, మరియు గ్రావెలు వేయుట–	3200–00
6)	కోళ్ళమిట్టకొంక పడమరదిశగ గణపతినగర్ దక్షిణావైపుగ ఎర్రవాలెపు చెరువువద్దవున్నరోడ్డు మరమ్మత్తు–	5000–00
7)	నబీసాహెబ్ వీధిలోవున్న బావి రిపేరు మరియు ప్లాటుఫారం కట్టుట–	1000–00

ప్రతి టెండరుదారుడు సరియైన ధరావత్తు కట్టిన రశీదును జతపరచి టెండరు ఇవ్వవలయును. పై టెండర్లు కార్యనిర్వహణాధికారి గారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని గ్రామపంచాయతీ కార్యాలయములో స్వీకరింపబడును. 7 దరు పనులు వర్కు ఆర్డరు యిచ్చిన 3 నెలల లోపల పూర్తిచేయ వలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

ఎ. రమణయ్య.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు
సూళ్ళూరుపేట గ్రామపంచాయతి.

TENDER NOTICE

Sealed Tenders in prescribed Tender Form will be received by the undersigned upto 15 Hrs. on 31-12-74 for manufacturing of 27'-0" R. C. C. Poles at Venkatagiri and Naidupet. The Tenders will be opened at 15-30 Hrs on the same day.

Sl. No.	Specification No	Name of Work.	Approximate value of work-	E. M. D. to be paid
1)	4/74-75	Manufacturing of 27'-0" long R.C.C Poles at 33/11 K. V. Venkatagiri S.S.	Rs. 18,000	Rs 450
2)	5/74-75	Manufacturing of 27'-0" long R C C Poles at 33/11 K.V. Naidupet S. S.	Rs 18,000	Rs. 450

2) The prescribed tender schedule are available for sale in the office of the Divisional Electrical Engineer, Operation, Nellore (Kotamitta). The cost of each Tender specification is Rs 5-15 which should be paid in the form of Demand Draft in favour of Divisional Electrical Engineer, Operation, Nellore payable on State Bank of India, Nellore.

3) The specifications will be sold upto 5-00 P.M. on 30—12—74.

4) Tender conditions and details are available in Tender forms.

B RAMANAIAH,
Divisional Elecl. Engineer,
Operation :: NELLORE

జమీన్ రైతు

శ్రీ ఆనంద కార్తీక బహుళ అమావాస్య
31–12–1974 శుక్రవారం

శిస్తులు పెరిగాయి!

రైతులకు సంబంధించి ఇటీవల పెరగకుండా వున్న అంశం ఒకటుంది– అదే భూమి శిస్తు. ఆ కొరతకూడా తీరింది; రెట్టింపు శిస్తు నెత్తిన పడింది!

వర్షాధారపు చెరువులక్రింద, సంవత్సరంలో ఎనిమిది మాసాలకంటే తక్కువకాలం పారుదలనిచ్చే నీటివనరుల క్రింద తప్ప; తక్కిన అన్ని ప్రభుత్వ నీటివనరులక్రింద వున్న మాగాణిశిస్తు నూటికి నూరుపాళ్ళు పెంచబడింది. ఏఏ నీటివనరుల క్రింద మాగాణి భూములకు ఈ హెచ్చింపు వర్తిస్తుందో రివిన్యూబోర్డు లిస్టు ప్రకటిస్తుంది. ఈ ప్రకటనమీద ప్రభుత్వానికి అప్పీలు చేసుకునే అవకాశముంది. చెరకు, నీటిపారుదలతో సాగుచేసేపత్తి, వర్జీనియాపొగాకు, అరటి, పసుపు, ఆకుతోటలకు ఎకరాకు రూ 25 లు; నీటిపారుదలతో సాగుచేసే వేరుశనగ, కొబ్బరి, నారింజ, నిమ్మ,బత్తాయి, ద్రాక్ష, మిరప వగైరా తోటలకు ఎకరాకు రూ 15; నాటుపొగాకు, మామిడి, జామ, బొప్పాయి, బంగాళాదుంప తోటలకు ఎకరాకు రూ 10; వర్షాధారపు పత్తి, నువ్వు, ప్రొద్దుపొడుపు, వంటనూనె విత్తనాల పైర్లు, వంటకు వుపయోగించని ఆముదాలవంటి నూనెవిత్తుల పైర్లు, ఉల్లి, వెల్లుల్లి, దనియాలు, అల్లం వగైరా పంటభూములకు ఎకరాకు రూ 5 లు– ప్రత్యేక శిస్తు విధించబడుతుంది. పదిసెంట్లకు తక్కువ వున్న భూములు ఈ శిస్తులు, పన్నుల పెంపకంనుండి మినహాయించబడినవి. సజ్జ, జొన్న, రాగి వగైరాల ప్రస్తావన లేదు; బహుశా ఆ పైర్లు శిస్తు హెచ్చింపు నుండి మినహాయింపబడినవేమో!

శిస్తు, పన్నులహెచ్చింపు వుత్తరువు రెండు వేర్వేరు ఆర్డినెన్సుల ద్వారా జారీచేయబడింది. శాసనసభ ఆమోదించే తడవు కూడా లేక, ఈ విధంగా చేయవలసి వచ్చిందన్నమాట. ఈసారి శిస్తులు ఈ రేట్లనుబట్టి చెల్లించవలసి వుంటుంది.

శిస్తులు, తోటలమీద పన్నులు పెంచడం అన్యాయమని, అనుచితమని, చెప్పబోవడం అనలేము. ధాన్యం ధరలు పెరిగాయి; వాణిజ్యపంటల ధరలు కూడా ఆకర్షణీయంగానే వున్నాయి. అందువల్లశిస్తులు పెంచడాన్ని ఆక్షేపించవలసిన అవసరం లేదు; నిరసన తెలియజేయవలసిన అగత్యం కూడా లేదు. కాని ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని అడగవలసిన ప్రశ్నలు కూడా లేకపోలేదు.

ధాన్యం, వాణిజ్యపంటల ధరలు వాటంతటవి పెరగడం, తగ్గడం తప్ప ప్రభుత్వం చేస్తున్నది, చేయగలిగింది ఏమీ వుండడంలేదు. అందువల్ల ధాన్యం ధరలు పెరిగాయిగనుక, శిస్తులుపన్నులు హెచ్చిస్తామనే నైతిక హక్కు ప్రభుత్వానికి లేదు. పొత్తుగా ఏమీచేయలేదు అనడం సమంజసంకాదుకాని; రైతును అనాదరించినట్లు, రైతును అలుసుగా చూచినట్లు ప్రభుత్వం సంఘంలో మరే వర్గాన్ని చూడడంలేదేమోననిపిస్తుంది. రైతుకు ఏ విషయంలో సహాయము, సహకారం, శ్రద్ధ, రక్షణ వుంటో చెప్పండి? నీటిసరఫరా సక్రమంగా వుందా? ఎరువు సరఫరా సరిగావుందా? విద్యుత్ సరఫరా క్రమబద్ధంగా వుందా? మార్కెట్ పరిస్థితి నమ్మకంగా వుందా?

జనవాణి

ఇంటర్ ఇంగ్లీషు– తుగ్లక్ మేలు!

విద్యాసంవత్సరం అంతం కావడానికి మూడ్నెల్ల వ్యవధికూడాలేదు. ఐనా యింతదాకా ఇంటర్మీడియట్ ఇంగ్లీషు పాఠ్యపుస్తకం వెలుగులోకి రాలేదంటే, అది మన విద్యాశాఖ నిర్లక్ష్యతకు నిలువుటద్దమే! ఇన్నాళ్ళకు ముక్కుతూ మూల్గుతూ సీనియర్ ఇంటర్ గద్యభాగం మాత్రం విడుదలైనట్లుంది. కాపీలు దండిగానే పడ్డాయంటున్నారు కానీ, అంగళ్ళలో మాత్రం దొరకడంలేదు!

ఆ గద్యభాగంకూడా మహా అందరగా వుందని, డిగ్రీ విద్యార్థుల స్థాయిని మించిన సిలబస్ వుందని కొందరంటున్నారు. కొని భాగాలు తొలగించడం జరిగిందట. ముందు నిర్ణేత లేకపోయిందేమిటి; పుస్తకాలు ఆలస్యంగా అందించిన ఫలితంగా పాఠ్యభాగాలు తొలగించడమెందుకు? ఆ భాగాలందుకు ఎంత ఖర్చు అయినట్లు? ఎందుకయినట్లు? తుగ్లక్ పాలన ఇంతకంటే అస్తవ్యస్తంగా వుండి వుండదనుకోను.

పద్యభాగ ప్రహసనం ఇంకా దారుణంగావుంది. ఇంటర్మీడియట్ బోర్డువారు పుస్తక ప్రచురణ ఒక వ్యక్తికి ప్రచురణ సంస్థకు అప్పగించారట. ఆ పబ్లిషరు ముందు ఒప్పుకుని, తర్వాత కాగితం ధర పెరిగిందని పేచీ పెట్టాడట. ధరైనా పెంచండి, లేదా సబ్సిడీగా కాగితమైనా ఇవ్వండి అన్నారట. రెండూ వీలుకాదన్నది బోర్డు. ఐతే అచ్చు వేయడం కాదన్నాడు పబ్లిషరు. మధ్యలో విద్యార్థులు నలిగి చస్తున్నారు.

సరే, అసలు పాయింటు భాగం మొత్తం తీసిపారేస్తే పోలా? పిల్లకాయలు హాయిగా ఊపిరి పీల్చేవారుగదా

—"స్పెక్టేటర్"

★

రైతుమీద ఏదిపెంచినా నూటికినూరుపాళ్ళు పెంచుతున్నారు. ఎరువుల విషయమే తీసుకోండి; యాభైరూపాయలున్న బస్తాను ఒక్కసారి నూరు రూపాయలు చేశారు. తెగుళ్ళమందులు మూడురెట్లు పెరిగాయి; శక్తిలేనిమందు కలికానికికూడా దొరకడం లేదు. విద్యుత్ రేటు ఎనిమిదిపైసలనుండి నది అంచెలుగా పదహారు పైసలైంది. ట్రాక్టర్ల ధరలు మితిమీరి పెరిగాయి. డీజిల్ పెరిగింది. ఆయిల్ ఇంజన్లకు వుపయోగించే క్రూడ్ ఆయిల్ రెట్టింపు అయింది. ఎలక్ట్రిక్ మోటార్లు, ఆయిల్ ఇంజన్లు అందుబాటుకాకుండానే పోతున్నాయి. ఒక్కటేమిటి– రైతుకు, వ్యవసాయానికి అవసరమైన ప్రతివస్తువు ధర ఆకాశాన్ని తాకుతున్నది. వీటి ధరలు ఇంత వుదారంగా పెంచుతున్న ప్రభుత్వం ధాన్యం తదితర వ్యవసాయోత్పత్తుల ధరల విషయం వచ్చేసరికి మీనమేషాలు లెక్కిస్తుంది, తటపటాయిస్తుంది, పితలాటకత్తుంది. ధాన్యం ధర క్వింటాలుకు నాలుగురూపాయలు పెంచేసరికి నాలుగు లోకాలు కనపడ్డాయి! లెవీ,ప్రొక్యూర్‌మెంటుని జబర్దస్తీచేసే ప్రభుత్వం, రైతు అవసరాల విషయంలో నిర్లక్ష్య వైఖరి నవలంబిస్తుంది. ఇదంతా ఎందుకు ఏకరువు పెడుతున్నామంటే, రైతు– వ్యవసాయం విషయంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా, దూరదృష్టి రహితంగా వ్యవహరిస్తున్నదో గుర్తుకు తేవడానికే వివరించవలసి వస్తున్నది.

శిస్తులు పెంచవలసిందే; రైతాంగం దానికి సమ్మతించవలసిందే. కాని రైతు పట్ల, వ్యవసాయంపట్ల ఇప్పటి సవతి తల్లి ప్రేమ, అనుభవరహితమైన విధానాలు ఇంకాకూడా కొనసాగితే వ్యవసాయ రంగంలో ప్రతిష్టంభన ఏర్పడే రోజు వస్తుందని హెచ్చరించక తప్పడంలేదు.

పెన్షన్లు పెంచాలి– డి. ఎ. ఇవ్వాలి

ప్రభుత్వం ధరల పెరుగుదల గమనించి ఎన్. జి. ఓ. వగైరా ఉద్యోగులకు డి. ఎ. పెంచుతూంది; రాజకీయ బాధితులకు ఆర్థిక సహాయం చేస్తూంది. మిలిటరీ పెన్షనర్ల

—కొరవ 6వ పేజీలో

నెల్లూరుజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్

రిజిస్టర్డు నెం. 10/60

బి. క్రిష్ణారెడ్డి, (అధ్యక్షుడు) నెల్లూరు-2
టి. రాఘయ్య, (కార్యదర్శి) 10-12-74

విజ్ఞప్తి

శ్రీయుత వ్యాపారస్తులు– కమీషన్ ఏజంట్సు– లారీ సప్లయర్సు లారీ యజమానుల కోరికమేరకు– లారీ బాడుగలు పట్టిక సవరించి నూతన బాడుగలు పట్టిక ప్రకారం తే 18—12—74 ది నుండి అమలు పరచుటకు తీర్మానించడమైనది. సోదర– ట్రాన్సుపోర్టు వ్యాపారస్తులు– కమీషన్ ఏజంట్సు– లారీ సప్లయర్సు– క్రొత్త బాడుగలు పట్టిక ప్రకారం మను ప్రకారం యికముందుగూడా తమ సహాయ సహకారములు యివ్వవలసిందిగా ప్రార్థించుచున్నారము

ముఖ్య గమనిక

(1) నూతన బాడుగల లిస్టు పై ఆఫీసులో పొందవచ్చును

(2) త్వరలో –క్యూ– (సీరియల్) పెట్టబోవుచున్నాము గనుక తప్పనిసరిగా, ప్రతి లారీయజమాని యీ విషయం గురించి తమతమ సలహాలు వ్రాయగోరుతాము. (తే 25-12-74 ది లోపల వ్రాయవలెను.)

(3) ప్రతి లారీయజమాని తమ వర్కర్లను, లారీ ఓనర్సు అసోసియేషన్ నిర్ణయాలకనుగుణంగా నడుచుకొనవలసినదిగా చెప్పవలయును.

తమ విధేయుడు,
టి. రాఘయ్య,
కార్యదర్శి.

నరోరా నిర్ణయాలు- కృష్ణకాంత్ ఆక్షేపణలు

పార్లమెంటులోకే జె. పి. వచ్చినాడా? ఈ కళనద్వారా దేశంలో ప్రజాస్వామికం వున్నదని మనకు రుజువైనది. ప్రజాస్వామికాలలో అమెరికన్ స్వరూపం గొప్పదని ప్రసిద్ధిగదా-అందువలననే కాబోలు, అట్టి గొప్ప ఆకారంతో బాటుగా దృశ్యమాన మయ్యే వాటర్‌గేట్ బాపతు సంరంభం కూడా మనకు లభించినది. అదీ వరస. మొరార్జీ సత్యాగ్రహ ప్రకటన అందరికీ బాధదాయకమైనది. లలిత నారాయణ మిశ్రకుకూడా కనువిప్పు కలిగించని దినికిది. అంతంత కరప్షన్ లోపల వుంచుకుని పరిపాలన సాగించడం సాధ్యంకాదని పరిపాలించేవారు తెలుసుకోవడం మంచిది.

నిగ్సన్-తనకా (అమెరికా, జపాని ముఖ్యులు) అంతటి సంపన్న దేశాలలో, అవినీతి-హత్యలు-ఆత్మహత్యలు విరివిగా సాగే ఆ దేశాలలో, తమమీదపడిన దెబ్బను తట్టుకోలేక పాయినారు. గింగిరాలు తిరిగి క్రిందపడినారు. ఎక్కడైనా సరే ఒక పల్లెటూళ్ళను సంపన్నం చేస్తుంది. అందరికీ ఆహారం, వస్త్రం, పుష్కలంగా వుంటవి. సాదా ఆహారం, సాదా వస్త్రం బ్లాక్‌మనీ-నైలోన్లు వుండవు. ఇప్పుడు పల్లెలతో సంబంధం లేని పారిశ్రామిక విధానం- పెరుగుదల జరుగుతున్నది. అప్పుడు పల్లెలు-చిన్న పట్టణాలే ప్రధానంగా వృద్ధికి రాగలవు. పల్లెలనుండివచ్చే సామాన్యులు-సమర్థులు అప్పుడు ముఖ్యమంత్రులు కాగలరు. సాదా జీవనం, నిరాడంబరవైఖరి సహజంగా ప్రచారానికి రాగలవు.

ఆనంద్ చెప్పింది ప్రజలకు మంచిదే గాని ప్రజలవద్దన నాయకత్వాలు వెలిగింది ప్రయోజనాలు సాధించుకునేవారికి గిట్టదు. అంతేగాక, ఇతరదేశాలలో గల రాజకీయ సంరంభం గొప్పదనే వ్యామోహంలో పడి ఇంకా అటువంటి మనస్తత్వాన్నే ప్రదర్శించే విద్యాధికులు వారికి తోడవుతారు.

ప్రజా ప్రబోధం విస్తారంగా జరిగి,

□□ చుండి జగన్నాథం □□

హద్దువరకు సైరించివుంటారు. అది దాటిన తర్వాత, అవినీతిపరులకు అభిశంసన, పదవీచ్యుతి తప్పవు, తప్పవు, తప్పవు.

రమారమి ఆనంద్ పథకం సర్వసమ్మతమైతే, పైని చెప్పినవారి విరోధాన్ని జయించి ఆ పథకం ముందుకు పోగలదు.

* * *

ప్రజాస్వామికంలో పెనుతుపాను వచ్చింది. అతి రాడికల్ అభిప్రాయాలుగల ముల్క్‌రాజ్ ఆనంద్ మనప్రజాస్వామిక రక్షకుల మాటలు విని వకవక నవ్వి, తానొక పథకాన్ని మన ఎదుటపెట్టినాడు. పార్లమెంటరీ ప్రజాస్వామికం పోతున్నదని విలపిస్తారెందుకు? - గాంధీజీ సూచించిన, మనకు నచ్చిపోయిన పంచాయత్ ప్రజాస్వామికాన్ని అమలుచేసుకోరాదా? - ఇంతింత వ్యయమయ్యే ఎగువ సభలకు, గవర్నర్ల పదవులకు స్వస్తి చెప్పరాదా?-సామాన్య ప్రజలు పాల్గొని, సన్నిహితంగా గుర్తించగల పరిపాలనను తెచ్చుకోరాదా?-ఒక నూత్న రాజ్యాంగ నిర్మాణ సభను పిలువరాదా? అని ఆయన ప్రశ్నిస్తున్నాడు.

హస్తాలతో, హృదయాలతో కృషిచేసి, పంచాయత్ ప్రజాస్వామికంలో, ప్రజలు తమ శక్తియుక్తులను వినియోగిస్తున్నారు. ఆ పరిశ్రమ ఫలితం చిన్నపట్టణాలను-

పాత వాసనలు దేశంలో కొంత బలంగావున్నవనే అభిప్రాయానికి దాఖలా దొరికినది. ఇందిరా కాంగ్రెస్ పెద్దల నరోరా (రహస్య) సమావేశంలో ఆకాశవాణిని మాస్కో లేక పాకిస్తాన్ రేడియోలవలె చేయవలెనని, ఇందిరా కాంగ్రెస్‌పార్టీ కమ్యూనిస్టుపార్టీతో కలిసి పరిమితమైన నియంతృత్వాన్ని వెంటనే సాగించవలెనని కొందరు సూచించినారట. ఇది ప్రభుత్వ శక్తిని బలపరచేదోయేమి. కాని మనకు కావలసినది ప్రజల విశ్వాసాన్ని, క్రియాశక్తిని బలపరచేశక్తి. ప్రజాశక్తి పెంపుగా వలెను.

అందువలన, కృష్ణకాంత్ ప్రభుత్వ శక్తిని పెంచే పథకాన్ని ఆక్షేపించినాడు ఈయన సోషలిస్టు. చంద్రశేఖర్‌బృందానికి చెందిన ఇందిరా కాంగ్రెస్‌వాది. ప్రజలు ఎక్కువగా తన సంస్థలు ఆదరించవలెననే ఆకాంక్షగలవాడు.

తన ఆక్షేపణకు ఆయన రెండు కారణాలు తెల్పినాడు. ఒకటి: పైనచెప్పిన కొందరి సూచన అమలుజరిగితే కమ్యూనిస్టులను ద్వేషించేవారి సంఖ్య అధికమవుతుంది. వర్తమానమయ్యే ప్రజారాజ్యానికి అది శ్రేయస్కరం కాదు. రెండు: కమ్యూనిస్టులకు లొంగిపోరాదు-ఇండోనేషియాలో కమ్యూనిస్టులు సుకర్నోతో కలిసి నానా గందరగోళం చేసి దేశాన్ని ఏగిలి పట్టించినారో తెలుసునుగదా!

అందరికీ సంపన్నస్థితి కాస్త హెచ్చుతగ్గులుగా కలిగేదేశాలలో కమ్యూనిస్టులకెవరు భయపడరు. రాజకీయ చైతన్యం విస్తారమై, రమారమి సరిసరి వర్ధించగల రాజకీయపక్షాలుండే దేశాలలో కూడా కమ్యూనిజం అంటే భయపడరు. అన్ని దృశ్యములతోపాటుగా కమ్యూనిజం ఒక పక్కన వుంటుంది. దానివలన చిక్కురాదు, రానివ్వరు.

ఎటూ గాని సీమలలోనే కమ్యూనిజం ఒక బలమైన రాజకీయ శక్తిగా జనాన్ని ఆకర్షిస్తుంది. దానికంటె బలమైన, సరసమైన, ఆదరణీయమైన శక్తులుంటే, అది తన హద్దులో వుంటుంది.

అందువలన, పుష్టిగల ప్రజారాజ్యం కమ్యూనిజమును ద్వేషించదు, దానికి లొంగదు. ఇది మనకు శ్రేయోమార్గం-దీనిని వీడితిమా, అపాయకరం అని కృష్ణకాంత్ హెచ్చరిక చేసినాడు.

ఇందిరా కాంగ్రెస్‌పార్టీ చంద్రశేఖర్-కృష్ణకాంత్ గారల వంటి సౌజన్యులైన సమరశీలురకు వశమైతే అందరం ఆనందిస్తాము. ఇట్టివారి తోడ్పాటుతో కాంగ్రెసు సంస్థ మళ్ళీ జీవం పోసుకుని కాంగ్రెస్ రాజ్యాన్ని దిద్దగల్గితే అందరికీ మంచిదే. అటువంటి సంస్థను ఎదిరించే పక్షములు కూడా బలమైనవి రాగలవు.

ప్రస్తుతం వితండవాదుల పొత్తుతో, అవకాశవాదుల గుంపుతో ఇందిరా కాంగ్రెస్ పాలన తన్నుతాను ఈడ్చుకుని వస్తున్నది. ఈడ్చే బండిపట్టాలు అరిగినవి, చక్రాలు విరుగుతున్నవి. ఫిర్యాదులు పెరుగుతున్నవి. ఆదరణ ప్రజలలో కుంటుపడినది. ప్రయోజనపరులకే అభిమానం మిగిలినది ఈ పరిస్థితి ఎవరికీ మంచిది కాదు.

* * *

అందువలన దేశంలో పరిపూర్ణమైన పరివర్తనకై ఉద్యమం కావలెననే అభిప్రాయం ప్రబలింది. దీనికి ప్రతీక జయప్రకాశనారాయణ ఈ సంగతిని రాజకీయ పక్షాలన్నింటిలో జనసంఘ్ చక్కగా అవగాహన చేసుకున్నది. ఢిల్లీలో జయప్రకాశ్‌తో కలసుకొనడానికి వచ్చిన ప్రతిపక్ష నాయకుల సభలో ప్రసంగిస్తూ అతల్ బిహారీ వాజ్‌పాయ్ ఆ భావాన్ని స్పష్టీకరించినాడు:

"పరిపాలించే పక్షానికి ప్రత్యామ్నాయంగా మరొక పక్షాన్ని నెలకొల్పడానికీ, సంపూర్ణ విప్లవసాధనకూ ముడిపెట్టరాదు, నేను రాజకీయ నాయకులకు మంచిపేరు, ప్రఖ్యాతులు లేవు వారిమీద ప్రజలకు నమ్మకం అత్యల్పం. కొత్తతరంవారు ప్రధానమంత్రులను చేయడానికి లేక మార్చడానికి పోరాటంలో దిగలేదు. గొప్ప, ఉజ్జ్వలమైన భవిష్యత్తుకై వారు పోరాడుతున్నారు. ఎన్నికల సంస్కరణలు వగైరాలు

—కొరవ 8వ పేజీలో

మాంసాహారులకు-

మంచి అవకాశం

★

తాజా గ్రుడ్లు; శుభ్రపరచిన కోడి, చేప, రొయ్యలు, మావద్ద విక్రయింపబడును.

J. P's Poultry and Marine Products

(By the side of Dr. J. Sankara Rao Hospital)
Subedarpet Road - NELLORE.

ఉన్నాలొయ్-

మన ప్రజాస్వామికం తీరు తెన్నులు- వాజ్‌పాయ్ వైరాగ్యం

జనసంఘం నాయకుడు శ్రీ అతల్ బెహారి వాజ్‌పాయ్ తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా యివ్వదలచానని ప్రకటించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా ప్రజాసేవ అసాధ్యమని, అధికారము పేరు సంపాదించుకోడానికిమాత్రం అది వుపయోగపడుతున్నదని వాజ్‌పాయ్ అభిప్రాయపడుతున్నారు పార్లమెంటు నిర్ణయాలు చర్చలమీద, హేతువాదంమీద, వాస్తవాలమీద జరగడంలేదని; కేవలం మెజారిటీపార్టీ అభీష్టానుసారం జరుగుతున్నాయని; ప్రజావాణికి పార్లమెంటు ప్రతిబింబంగాలేదని వాజ్‌పాయ్ అంటున్నారు. పార్లమెంటులో నిత్యావ్యవహారమై పోయిన కేకలు, అరుపులు, అసభ్య దృశ్యాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని అంతర్గత బలాన్ని దాటవు మితిమీరిన ప్రవాహం పేరుతో అధికారపార్టీ ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. బలం తగ్గిపోవడంతో ప్రతిపక్షాలు నిస్సహాయమైపోయాయి.-అంటున్నారు శ్రీ వాజ్‌పాయ్. పార్లమెంటులో సత్యాగ్రహం చేయడానికి వ్యక్తిగతంగా తాను వ్యతిరేకినని, కాని ప్రతిపక్షాలకు గత్యంతరంలేదని ఆయన వెలిబుచ్చారు.

పాండిచ్చేరి లైసెన్సుల కుంభకోణం విషయంలో ప్రతిపక్షాల పట్టుదల-ప్రభుత్వం మొండితనంమీద పార్లమెంటు రభస పర్యవసానంగా వాజ్‌పాయ్‌లో ఏర్పడిన నిర్వేదానికి, విరక్తికి పై అభిప్రాయాలు నిదర్శనం. 'ఇదంతా స్టంట్' అన్నారు కాంగ్రెస్ పక్షులు కొందరు. అది వారి అభిప్రాయం; దాంతో వసం ఏకీభవించవలసిన అవసరంలేదు. ఏమంటే ప్రతిపక్షాలు తమను ముప్పతిప్పలుపెట్టి మూడు చెరువుల నీళ్ళుతాగిస్తుంటే, ఆ ప్రతిపక్ష నాయకుని వైరాగ్యంపట్ల వారు అంతకంటే భిన్నమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చే వీలులేదు!

వాజ్‌పాయి చెప్పేదానిలో నిజం లేకపోలేదు మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏదో పెద్దలోపమేవుంది దాని

యథార్థవాది

నడకకూడా విచిత్రంగావుంది. ఎవరెన్ని చెప్పినా, వినకుండినా, మొత్తుకున్నా, అభ్యర్థి ఎవరనేది చూడకుండా ఇందిరమ్మ బొమ్మ చూచి ఓట్లిచ్చి బ్రహ్మరథంపట్టి పట్టంకట్టిన జనం, ఇప్పుడు ఆమె మాట వినిపించుకోకుండా ఎదురుతిరుగుతున్నారంటే ఏమనుకోవాలి? ఏ ప్రతిపక్షీయులనైతే డిపాజిట్ కూడా రాకుండా పరాభవించారో, ఆ ప్రతిపక్షీయుల చేతిలో ప్రజలు కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నారంటే ఏమర్థం చెప్పుకోవాలి? ఇందిరమ్మ తప్పా? ప్రజల అనాలోచితపు వెర్రివ్యవహారమా? ఏవ్యక్తినయితే అవినీతిపరుడని, అవినీతిపక్షపాతుడని, అధికార దుర్వినియోగపరుడని అపఖ్యాతిపాలవుతాడో, అందరిచేత యీన

—కొరవ 9వ పేజీలో

ట్రాక్టర్లు - స్కూటర్లు

1. ఫోర్డ్ 3000 ట్రాక్టరు, 46.7 హార్స్‌పవర్

మీరు దీనిని డిశంబరు లోపల బుక్ చేసుకొనిన సీజనుకు అందగలదు. స్పేర్ పార్ట్స్ సులభముగా లభ్యమగును.

2. ఎస్కార్ట్ 335 ట్రాక్టరు, 35 హార్స్‌పవర్

(ఎ) దీనికి ప్రఖ్యాతిచెందిన ఉర్సస్ వాటర్‌కూల్డ్ ఇంజను బిగింపబడినది
(బి) డీజలు గంటకు 2½ నుండి 3 లీటర్లు మాత్రమే దాలును.
(సి) ఆటోమాటిక్ డెప్త్ కంట్రోలు అమర్చబడినది.
(డి) ఇంజనాయిల్ ఫిల్టర్ మార్చనవసరములేదు.
(ఇ) ఇంజను దీర్ఘకాలము తక్కువఖర్చుతో పనిచేయగలదు.
(ఎఫ్) స్పేర్ పార్ట్స్ చౌకలో సులభముగా లభించును.

3. రాజ్‌దూత్ మోటారు సైకిళ్ళు మరియు స్కూటర్లు

ఒకటి రెండు మాసములలో దొరకగలవు.

ఇతర వివరములకు

రావ్ సన్స్

ఆథరైజ్డు డీలర్స్ ఫార్ నెల్లూరు మరియు రాయలసీమ జిల్లాలకు


ఫోన్ : 634

నెం. 6, పాతపోస్టాఫీసు రోడ్డు

నెల్లూరు-3.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?



అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంటే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.


గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభింపజేయు కాంప్లెక్సు ఎరువు.

ఇంతెందుకు – గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.


దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృధాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన లొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు.

ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృధాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు భృదమైన ప్రేళ్లలో వేపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లుగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.



మామూలు రసాయన ఎరువులు వాడితే వీము జరుగుతుందో చూడండి:
వీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృధా అవుతుంది. భాస్వరామ్లము, నేలలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.



గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి:
గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీని వలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



మిరప జొన్న

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

చేనుకు చేవ, రైతుకు రొక్కం–గ్రోమోర్

AIYAM-GR, 427 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

వెంకటాచలం సమితి ఉపాధ్యాయినివహానభంగం

'నిదలేనిఆదది'-అంటే ఆదేదో కట్టు కథలెమ్మని కొట్టిపారేస్తాం. కాని నిజానికీ ఆధునిక సమాజంలో 'అబల'కు నిద అనేది వుందా? ది క్కు లే ని దీనురాలికి న్యాయంజరిగే అవకాశముందా? కిరాతకుల దౌష్ట్యాలకు బలయ్యే అనాధలనువట్టం రక్షిస్తుందా? ఈ అతిదారుణ, హృదయవిదారక వాస్తవ సంఘటన వినిమీరే చెప్పండి–

వెంకటాచలం సమితి దవటపాళెం ప్రాథమిక పాఠశాలలో దువ్వూరు మేరీ బాయి (35) అనే వితంతువు టీచరుగా పనిచేస్తూంది. ఆమె భర్త వెంకటాచలంలో టీచరుగా వుండేవాడు; సంవత్సరం క్రితం మరణించాడు. కార్య, నల్లూరు విద్యలు అనాధలయ్యారు. విద్యలను పోషించుకోడానికి మేరీబాయి టీచరు ఉద్యోగంచేస్తూ, వెంకటాచలంలోనే కాపురముంటూంది. రోజూ దవటపాళె పోయి, సాయంకాలం తిరిగి వస్తుండేది.

10 తేది సాయంకాలం 5 గంటల ప్రాంతంలో మేరీ బాయి స్కూలునుంచి వెంకటాచలం తిరిగి వస్తూంది. కనుపూరుకు ముందున్న మాదిడిగుంటతోవు దాటింది. అంతలో కనుపూరుకు చెందిన మేకిరొండ రమణయ్య అనే పాతికేళ్ళ యువకుడు ఎదురై ఆమెను అటకాయించి, వాటేసుకున్నాడట. ఆమె రెండు చేతులూ బోడించి ప్రాణభయపడించట. కాని ఆ కామబధిరుడికి ఆర్తనాదాలుశ్రవణానందకరాలైనాయేమో; బలవంతంగా పొదలదాటుకు ఈడ్చుకపోయి, పశువుకన్నా హీనంగా ఆమెను చెరిచాడట. పావం, ఆమె ఎన్ని దణ్ణాలు పెట్టినా, ఎంత బ్రతిమలాడినా, ఎంత నిరోధించినా, అరచిమొత్తుకున్నా ఫలితం లేకపోయిందట నిస్సహాయంగా అతడి రాక్షసరతికి బలైపోయిందా అబల!

అంతలో ఆ దారిన వెళ్తుండిన వారామె ఆర్తనాదాలువిన్నారట.కనువర్తిపాడువాసి బిల్లా గ్రామోద్యోగ సంరక్షకుడు శ్రీ పొన్నబోలు వేణుగోపాలరెడ్డి కుమారుడు, లాకాలేజి విద్యార్థి–సుధాకరరెడ్డి. ఎం. ఎ. విద్యార్థి నెల్లూరు వీరరాఘవులు 24 మంది కూలీలను వెంటబెట్టుకుని దవటపాళెం వెళ్ళి వరినారుపెరికిందుకుని తిరిగివస్తూ, స్త్రీ అరుపులు విన్నారట. ఒక్కచేదో అన్యాయం జరుగుతూందనిఊహించి,పరిసరప్రాంతాలు

మా విలేఖరి

వెతుకుతూపోతే, దారుణాకారంలో పొదల చాటునుండి అరుచుకుంటూవస్తున్న మేరీ బాయికనిపించిందట. పరిస్థితిఅర్థంచేసుకుని వెంటనే ఆ ముళ్ళకంపల్లోపడి పరుగుపెట్టి ఆ కిరాతకుణ్ణి పట్టుకున్నారట. ఆడ మగ కూలీలు వాడికి బాగా దేహశుద్ధి జరిపి, మున్సుకు అప్పగించాలని కనుపూరుకు తీసుకెళ్లారట. ఊరిగెమిట్లో ఆ కామాంధుడి పాలేరు కాబోలు ఎదురై అటకాయించబోయాడట. ఆ ఆటసాగదని తెలిసి, మున్సు ఇల్లు చూపిస్తాను రండి – అని వాళ్ళను ఊళ్ళోకి తీసుకెళ్ళాడట.

ఊళ్ళో ఒకయిల్లుచూపి, అదేమున్సు ఇల్లనిచెప్పి, అందర్నీ వీధిలోనే వుండమని, ఇద్దర్నిమాత్రం ఇంట్లోకి తీసుకెళ్ళి, తలుపులు బిడాయించి దండుకామని బెదిరించారట. ఆ ఇద్దరూ ఎట్లాగో తప్పించుకుని, మున్సుకు రిపోర్టుచేసే ప్రయత్నం చిరమించుకుని ఊరినుండి బయటపడ్డారట.

అక్కణ్ణుంచి, ఆఇద్దరు విద్యావంతులు, ఆకూలీలు మేరీ బాయిని వెంటబెట్టుకుని సాయంకాలం 6-30 గంటలకు వెంకటాచలం పోలీసుస్టేషన్ చేరారట. ఎస్.ఐ.కి రిపోర్టివ్వబోతే, ఆయన పట్టించుకోలేదట. పైగా కలువాయి రోడ్డులో ఎక్కడో వ్యభిచారిణుల గిరాకీ వుందని సిబ్బంది నమేతంగా తరలివెళ్ళి ఎప్పుడో రాత్రి 11గంటలకు ఊడిపడ్డారట. 12 గంటలకుకాబోలు ఆమెను వైద్యపరీక్షకు పంపించారట.

తర్వాతెవ్వడో నేరస్థుడికోసం'గాలింపు' మొదలుపెట్టా ట! స్త్రీ మానభంగం దర్యాప్తుకంటే వ్యభిచారిణులవేట ప్రధాన బాధ్యతగా భావించిన పోలీసు నేరస్థుడి 'గాలింపు' ఎంత సమర్థవంతంగా నిర్వహించగలదో ఊహించుకోవచ్చు; వారి ధోరణియే మిటో అర్థంచేసుకోవచ్చు. మానభంగం అంటూ ఫిర్యాదువస్తే బాధ్యతకల్గిన పోలీసాఫీసరు అట్లాగేనా వ్యవహరించాల్సింది? ఆమెను తక్షణమే మెడికలాఫీసరువద్దకు పంపి, తాను నేరస్థలానికి దూకాల్సిన అవసరంలేదా? పల్లెల్లోనైనా అంతమాత్రం రక్షణ ఇవ్వలేకపోతే ఇక పోలీసనేది ఎందుకు? ఆ కాఖమీద జనానికి నమ్మకం వుండాలంటే ఎట్లా వుంటుంది? నేరం చెయ్యడమెంత తప్పో దాన్ని మర్యాపెట్టడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడమూ అంతటితప్పే! రిపోర్టు యివ్వడానికి వచ్చిన వాళ్ళను దాదాపు ఐదున్నర గంటలసేపు స్టేషన్లో దిక్కూ దివాణంలేకుండా వదిలేశారంటే అది పోలీసుస్టేషనేనా? అక్కడ న్యాయం బరిగే అవకాశమంటూ వుందా?

నేరాన్నయినా క్షమించవచ్చు కాని ఆ నేరాన్నుండి లాభాలు పొందాలని చూచే పోలీసునుమాత్రం క్షమించకూడదు. ఎస్. పి. ఖచ్చితంగా వ్యవహరిస్తే ఇతరులకైనా భయభక్తులుంటాయి. లేదా–పోలీసంటే అందరికీ సలీసైపోవడంలో ఆశ్చర్యం ఏదిలేదనుకోవల్సిందే!

విజయమూరు ఆర్. ఐ. పై దౌర్జన్యం!

విజయమూరు రిజిస్ట్రార్ ఇన్స్పెక్టరు శ్రీ జి. నాగభూషణరావును 5 తేది పట్టపగలు, నట్టనడిపిదిలో, గ్రామమునసబు, ప్రాహిబిషన్ ఎస్. ఐ. వగైరాల సమక్షంలో బయ్యపురెడ్డి కోటారెడ్డి అనేవ్యక్తి కొట్టాడట. ఈ కోటారెడ్డి విజయమూరు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అని 'వికాలాంధ్ర' వల్ల

జిల్లా వార్తలు

తెలుస్తుందేకాని, విజయమూరులో అతనిని కాదీగా భావిస్తారట. సదరు కోటారెడ్డి విడిలో పోతున్న ఆర్. ఐ. వద్దకు వచ్చి ఏదో బియ్యంషాపు తగిలించేయమన్నాడట. అవసరమైతే నేను తగిలిస్తాను, సిఫార్సు అనవసరం అని ఆర్. ఐ. జవాబు చెప్పాడట.అంతే;కోటారెడ్డిసహగ్రహైకర్ ఐ ముఖాన బలంగా గుద్దాడు అతని పెదవి చిగిరి, గుడ్డలు రక్తసిక్తమయ్యాయి. ఆ ఆర్ ఐ ఆ నెత్తుటగుడ్డతోనే పోలీస్ స్టేషన్కుపోయి రిపోర్టుయిచ్చాడట. కోటారెడ్డిగారుపరారీలో వున్నాడట.

అక్కడనుకోవడం ఆర్. ఐ. మీద కోటారెడ్డి ఆగ్రహానికి కారణం బియ్యం అంగడి తగిలించకపోవడం; తాను కోరినవ్యక్తి బియ్యం, చక్కెర, గోధుమలను వర్తకుడు ఇవ్వలేదనే కోపంవల్లనే దౌర్జన్యానికి దిగాడని అంటారు. అధికార్లను బెదరించి లొంగదీసుకో ప్రయత్నించడం, వీలుకాకుంటే యిటువంటి దౌర్జన్యాలకు పూనుకోవడం కోటారెడ్డి గత చరిత్రలో వున్నాయంటారు. ఒకసారి పోలీస్ స్టేషన్మీద రాళ్ళు రువ్వాడనికూడా అంటారు.

ఏమైనా వెంటనే గట్టిచర్య తీసుకోవడం అవసరం. లేకుంటే గ్రామాలలో ఏ ప్రభుత్వోద్యోగి పని చేయలేడుగదా!

జిల్లాలో కలరా

ఈ సంవత్సరం వరికోతలకుముందే కలరా ప్రారంభమైనట్లుంది. అసలు ఇటీవలి సంవత్సరాల్లో కలరాపేరే వినబడడం లేదు. అటువంటిది ఈ సంవత్సరం అప్పుడప్పుడు అక్కడక్కడ వినిపిస్తున్నది. దీనికి కారణమేమిటోమరి; ఆరోగ్యశాఖ చెప్పాలి!

జిల్లాలో అక్కడక్కడ కలరావ్యాపించి వున్నట్లుంది. ఆవివరాలు మరొకచోట యిస్తాము.

కోవూరు తాలూకా తుమ్మెర్లపు 7 తేది కలరా విచ్చేసింది. 7 మందికి తగిలింది.

—గౌరవ 11 వ పేజీలో

నెల్లూరుజిల్లా రాజకీయ చైతన్యతరంగాలు

దివ్యజ్ఞాన సమాజం దించిన ఊడలు

కాంగ్రెసు సంస్థకు కామే ప్రాణదాతల మని థియోసోఫికల్ సొసైటీ వారు, ముఖ్యంగా కల్నల్ హెచ్. యస్ ఆల్కాట్ తన వాదాన్ని మరి మాడేళ్ళకు వినిపించబోతాడు. మదాం బ్లావట్స్కీతో కలిసి ఆయన ఈలోపల దేశాన్ని చుట్టివెయ్యసాగాడు. దివ్యజ్ఞాన సమాజ ప్రచారయాత్రలో మద్రాసువిడిచాక వారిద్దరిలో మొట్టమొదట తగిలిన స్థలం నెల్లూరు.

1882 మే 9న మద్రాసునుంచి సముద్రం మీద పడవలో బయలుదేరి ముత్తుకూరువద్ద పడవ దిగేసరికి, దిరిరాకను ఎదురుచూస్తూ ఒక పెద్ద ప్రతినిధివర్గం కనిపించింది. స్వాగతపత్రం చదివాక, వీరు నెల్లూరికి ప్రయాణమయ్యారు. ఈ పదిహేనుమైళ్ళదూరమూ మూడు గంటల్లో అంతరించింది. అయితే పిరెక్కి కూర్చున్న ఫిటన్ (గుర్రపు సారటు)ను గుర్రాలు లాగలేదు లాగింది ఉరదపాటి చురుకైన యానాదులని ఆల్కాట్ తన "ఓల్డ్ డైరీ లీవ్స్" (సెకండ్ సీరీస్ 1878-83)లో రాసిపెట్టుకున్నాడు.

ఇక నెల్లూరులో నిరికి బ్రహ్మరథమే పట్టారు. బ్రహ్మాండమైన ఇల్లాకటి సమకూర్చారు. రెండు స్వాగతపత్రాలు–ఒకటి దేశభాషలో, రెండవది రాజభాషలో–చదివారు. మరురోజున ఉపన్యాసం, సభ్యత్వప్రదానాలు. ఆ సాయంకాలం తిల్లాలోని కొమ్మలుదిరిగిన పండితులు కట్ట గట్టుకువచ్చి ప్రశ్నల వర్షం కురిపించారు. ఆ ప్రశ్నలేమిటో సమాధానాలేమిటో తెలియదుగాని పండితులకు వాళ్ళకు పడి ఉండాలి.ఆ రాత్రి 11 గంటలవేళ నెల్లూరు దివ్యజ్ఞానసమాజశాఖ ఏర్పాటైంది. మే 9వ మకొక ఉపన్యాసం. మరికొన్ని సభ్యత్వ స్వీకరణలు. వచ్చినవని దర్శకగా చేసుకుని మే 9న వీరు మైపాడు వద్ద మళ్ళీ సముద్రప్రవేశం చేశారు.

అట్లా దివ్యజ్ఞాన సమాజంలో చేరినవాళ్లో బోడిరెడ్డి రంగారెడ్డి ఒకడు.

శ్రీ కె. వి. రమణారెడ్డి

'ఇంటర్నేషనల్ థియోసోఫికల్ డైరక్టరీ 1938'లో అయనగురించి ఈకింది సమాచారం ఉంది.

'రెడ్డి, వి రంగా. పుట్టుక 18-7-1854, యఫ్ బి. యస్. 8-5-1882. స్థాపకులు ప్రారంభించిన సంస్కృత పాఠశాలను 56 సంవత్సరాలు పెంది పోషించాడు. 1907 తర్వాత ఆదయారునుండి నెల్లూరికి ప్రయాణాలు చేస్తూవచ్చాడు. 1907–1910 లో అదయారులోని థియోసోఫికల్ పబ్లిషింగ్ హౌజ్‌ను నిర్వహించాడు. ఆ తర్వాత ఆరామ పర్యవేక్షకుడుగా, అనేక అదయారు కట్టడాలకు ఇంజనీరుగా పని చేశాడు. 1936 లో నిర్మాణ విషయాలనుహోదారుద్దావట్స్కీ ఆరామానికి వాలుగు వేల రూపాయలిచ్చాడు సొంత ఖర్చుతో భోజనశాల కట్టించాడు. 1917 లో "ది కామన్‌వీల్" పత్రికా ప్రచురణకర్త

—కొరవ 11వ పేజీలో

స్థాపితం : 12–12–1956

ది ఇందుకూరుపేట గ్రామీణ సహకార బ్యాంకు లిమిటెడ్ - (1039)

The Indukurpet Co-operative Rural Bank Limited., – Indukurpet.

కృతజ్ఞతాభివందనములు

పై బ్యాంకు అనర్గళ సేవానిరతితో పదునెనిమిది సంవత్సరములు పూర్తిచేసి పందొమ్మిదవ సంవత్సరము ప్రారంభింపనున్న శుభసందర్భమున మా సభ్యులకు, ఖాతాదారులకు, పెట్టుబడిదారులైన నెల్లూరు స్టేట్ బ్యాంకు (టౌన్ బ్రాంచి) వారికి మా కృతజ్ఞతాభివందనములు తెలియజేయుచున్నాము.

చెల్లించిన మూలధనము : రూ 1,79,150.00
డిపాజిట్లు : రూ 7,90,000.00
మెంబర్లకు ఇచ్చినఋణములు : రూ 12,33,668.00

ఎల్లప్పుడు ప్రజాసేవయే మా ధ్యేయం

పి. నరసింహం బి. కాం., హోన్. డి. సి.
సెక్రెటరి.

గునుపాటి సుబ్బారామిరెడ్డి
అధ్యక్షులు.

జక్కా రంగారెడ్డి
ఉపాధ్యక్షులు

యర్రంరెడ్డి బాలకృష్ణారెడ్డి, పొన్నలగద్ద నరసింహారావు, కూకటి కోదండరామిరెడ్డి,
తిక్కవరపు సుబ్బారామిరెడ్డి, బంగుటూరు వెంకటరమణారెడ్డి.

డైరెక్టర్లు

నెల్లూరు కబుర్లు

విహర్మకుడు

ఆర్. డి. ఆర్.

కోస్తా ప్రాంత ప్లానింగ్ డెవలప్మెంటు కమిటీ అధ్యక్షుడు శ్రీ రేబాల దశరథరామ రెడ్డి 15 తేది ఉదయం నెల్లూరు చేరుకున్నారు; ఆ రోజంతా బుచ్చి సమితి అధ్యక్షుడు ఏర్పాటుచేసే సాముద్రిక(?) మాల్లో పాల్గొని; 16 తేది వుదయం రైలులో తిరుపతికి పోతారు.

రామరెడ్డిగారి వర్ధంతి

కాలం ఎంతవేగంగా ప్రవహిస్తుందో చూడండి! తిక్కవరపు రామరెడ్డిగారు నిన్న మొన్న కన్నుమూసినట్లుంది; అప్పుడే సంవత్సరం దాటిపోయింది. 9 తేది సాయంకాలం 'సువర్ణనమహల్'లో సందర్భోచితంగా, నిరాడంబరంగా, గంభీరంగా ప్రథమవర్ధంతి జరిగింది. రామరెడ్డిగారి పుత్రులు పఠాభి, శిశుకుమారరెడ్డి పేర గోపాలరెడ్డిగారు సంవిసఆహ్వానాల్లో దాన్ని వర్ధంతి అనలేదు. సంస్మరణ సమావేశమన్నారు; శ్రీ మోదర్ల రామకృష్ణయ్య దూజమాన్యాన జరుగుతుందన్నారు.

రామరెడ్డిగారికి ప్రీతిపూర్వకమైన మహాభారతంలోని వేదాంతసారాన్ని మోచర్లవారు సులభగ్రాహ్యంగా అందించారు. వేద సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇడాల సుబ్బరామశాస్త్రి సహజ ప్రశంసాత్మక ధోరణిలో రామరెడ్డిగారిఔదార్యాన్ని, కవిపండిత పోషణాది సద్గుణాలను కీర్తించారు. వి ఆర్. కాలేజి తెలుగుపండితుడు శ్రీ గోనుగుంట వెంకటసుబ్బయ్య రామరెడ్డిగార్ని రామదూపాలుడుగా, రాయప్రోలు, జాషువా, తెనుగులెంక ఇత్యాది కవులను ఆప్తదిగ్గజాలుగా ఊహించి, 'భువనవిజయ' రూపకంగా ఈ కార్యక్రమంగా వర్ణించారు. కస్తూరిదేవి విద్యాలయ బాలికల భగవద్గీతా పఠనంతో సమావేశం ముక్తసరిగా ముగిసింది

శ్రీ న్యాయంపాటల వెంకటరమణశర్మ, శ్రీ దుగ్గిశెట్టి వెంకటరమణయ్యకూడా ప్రశంసాపద్యాలు చదివారు. రామకృష్ణయ్యగార్ని 'వరాలి' నూటపదార్లతో సన్మానించారు.

మూడవ బ్రాంచి

నెల్లూరులో స్టేట్ బ్యాంకి మూడవ బ్రాంచి ఏర్పడింది ఫత్తేఖాన్‌పేటలో నెలకొల్పబడిన ఈ శాఖను 10 తేది డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. శరవేగంగా విస్తరిస్తున్న దక్షిణ నెల్లూరుకు ఇది అందుబాటుగా,సౌకర్యంగా వుంటుంది. ప్రదేశం, భవనం – బారకాసు బ్రాంచి ఏజంటు శ్రీ రామమూర్తి వెలిబుచ్చినట్లు – 'హోమ్లీ'గా వున్నాయి. కాని తర్వాతైనా దర్గామిట్ట హాస్పిటల్ పరిసరాల్లో ఒక శాఖ అవసరమనిపిస్తుంది. దీనిని అక్కడకు మార్చవచ్చు; వ్యాపారం వున్నదనుకుంటే ఇంకోశాఖన్నే ప్రారంభించవచ్చు.

ప్రారంభోత్సవసభకు శ్రీ ఆర్ ఎల్. రెడ్డి అధ్యక్షత వహించారు. కొత్తశాఖల నిర్మాతకర్త. టవున్‌బ్రాంచి ఏజంటయిన శ్రీ ఎ. శ్రీనివాసులు ఆహూతులకు స్వాగతం చెప్పారు. లక్ష్మీనరసారెడ్డిగారి ప్రసంగం ఆయన సహజధోరణిలోనే సాగింది. ఒక ఆర్డినెన్సుద్వారా బ్యాంకి డిపాజిట్లు ప్రభుత్వం గుటకాయస్వాహా చేస్తుందేమోనన్నారు. పేదవాళ్ళకిచ్చే అప్పులు వసూలుకావన్నారు. వ్యవసాయదార్లకు ఋణాలు ఇవ్వడం ప్రమాదకరమేనన్నారు. నెల్లూరులో ఎన్ని ప్రెస్టోలు ఐంకులున్నాయో, ఎన్ని సినిమాహాళ్ళున్నాయో అన్ని బ్యాంకులున్నాయన్నారు. ఇన్ని సందేహాలు, ఇన్ని యాక్కలాలే! ఇన్ని సందేహాలువెలిబుచ్చిన శ్రీ ఆర్.ఎల్. రెడ్డి ఆఖరున బోణీగా 15 వేలు డిపాజిట్ చేశారు!

గోపాలరెడ్డిగారి వుపన్యాసం గంభీరంగా, పరిణితిగా, నిర్మాణాత్మకంగా వున్నది కొత్తగా ఒక బ్యాంకి శాఖ ప్రారంభమైనదంటే, ఆ ప్రాంతంలోని ప్రజల ఆర్థిక స్తోమత పెంపొందేటట్లు దానిని; పదేళ్ళతర్వాత సర్వేచేస్తే ఈ సత్ఫలితం కనపడాలనిచెప్పారు. వ్యాపారులకు, వుద్యోగులకు, విద్యార్థులకు వుపయోగకరంగా టవునులోని ఒక బ్రాంచి సాయంత్రం 6 గంటలవరకు పనిచేయడం అవసరమని; రాత్రి 8 గంటల వరకు పనిచేసే ఒక బ్యాంకు శాఖను గవర్నరుగా తాను కాన్పూరులో ప్రారంభోత్సవం చేశానని చెప్పారు. డిపాజిట్లను ప్రభుత్వం స్వాధీనపరచుకుంటుందనే భయం తనకు లేనేలేదన్నారు గోపాలరెడ్డి

పాతబ్రాంచి ఏజంటు శ్రీ పి రామమూర్తి కూడా ప్రసంగించారు.

ఫత్తేఖాన్‌పేట బ్యాంచికి ఫీల్డ్ ఆఫీసరుగా అనుభవమున్న శ్రీమతి గాయత్రి ఏజంటుగా నియమింపబడినారు.

హైదరాబాదులో మనవాళ్ళ పరిశ్రమ

పారిశ్రామికంగా మనజిల్లా ఎదగడం మానేసి బాలాకాలమైనా, మరుగుజ్జుగా తయారైనా-ఇతర ప్రాంతాలకు వెళ్ళి మన నెల్లూరీయులు భారీపరిశ్రమలే ప్రారంభిస్తున్నారు; విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇందుకూరుపేట సమితి ఉపరాజు శ్రీ గనుపాటి సుబ్బరామరెడ్డి కుమారుడు వెంకటకృష్ణారెడ్డి హైదరాబాదు సమీపాన పత్తన్‌చెరువు అనేప్రాంతంలో నాలుగున్నరకోట్ల పరిశ్రమ తలపెట్టాడు. 'నోవో పాన్ ఇండియా లిమిటెడ్' అనేపేరుతో పర్నిచరును, తలుపులు వగైరా గృహసామగ్రికి, టెలివిజన్ క్యాబినెట్లకు ఉపయోగపడేబోర్డు తయారుచేసే పరిశ్రమ యిది. మొన్న 1 తేది ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతన పత్తన్‌చెరువులో పరిశ్రమలమంత్రి శ్రీ జి.రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ పరిశ్రమకు ఆం. ప్ర. ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ సహాయం చేస్తుంది. ఏటా 20 వే. మెట్రిక్ టన్నుల బోర్డును ఉత్పత్తి చేస్తుందట 300 మందికి ఉద్యోగాలు, దాదాపు వెయ్యి మంది కార్మికులకు జీవనోపాధికల్పిస్తుందట

మనజిల్లాకు మేలు కల్గించే పరిశ్రమ కాకపోయినా, నెల్లూరీయుడి ప్రయత్నం గనుక 'విజయీభవ' అందాం.

యజ్ఞం జమాఖర్చులు

ఐదునెలల క్రితం జరిగిన శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహస్వామి మహాయజ్ఞానికి సంబంధించిన జమాఖర్చులను ఆడిట్ చేయించి కార్యనిర్వాహకసంఘంవారు ప్రకటించారు. యజ్ఞానికి వసూలైన విరాళాల మొత్తం రూ 94,089–74 లు; ఖర్చు రూ76,022-42; నిల్వ రూ 18,067-32లు.

మిగిలిన మొత్తాన్ని కళ్యాణమండప నిర్మాణానికి వెచ్చించాలని మహాయజ్ఞ కార్యనిర్వాహక సంఘం నిర్ణయించింది. 60 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పువుండే ఈ కళ్యాణమండప నిర్మాణానికి వుదారులైన దాత ఎవరైనా ముందుకువస్తే, పై నిల్వ మొత్తాన్నికూడా యిస్తారట. కళ్యాణ మండపానికి దేవాలయాల మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ఈ నెల 27 తేది శంకుస్థాపన చేస్తారట. భక్తులైన దాతలకు మంచిఅవకాశం!

యజ్ఞానికి సహాయపడిన దాతలకు, సహకరించిన తదితరులందరికి కార్యనిర్వాహక సంఘంవారు తమ కృతజ్ఞతలను, లక్ష్మీనృసింహుని ఆశీర్వాదాలను అందజేస్తున్నారు.

మళ్ళీ స్కిల్ గేమ్స్?

'జాలీ ఎంటర్‌టైన్‌మెంట్స్' అనే పేరుతో విజయమహల్ సమీపాన వెలిసి, వేలాది కుటుంబాలను పీల్చి పిప్పిచేసిన జూదగృహం ఉరఫ్ బూతగృహం మన నెల్లూరును వదిలిపెట్టేట్టులేదు. మొండి శిఖండి మాదిరి ఒకవైపు నరికితే మరొకవైపు ప్రాణం పోసుకుంటూంది.

విజయమహల్ ప్రాంతంలో మూతపడిన ఆ జూదగృహం ఇప్పుడు మునిసిపల్ గెస్టుడిటాటి, బాలాజీనగర్ అవతల మహాలక్ష్మీనగర్లో దాపురించబోతూంది. మునుపటికంటే భారీ ఎత్తున, ఇంకా ఆకర్షణీయంగా, ఇంకా అశ్లీల అసభ్యశృంగార కేళీవిలాసభరితంగా అవతరించబోతూంది.

అది పంచాయితీప్రాంతం. డబ్బుకు కక్కుర్తిపడి అనుమతిచ్చినట్లున్నారు. ఇప్పుడేహెచ్చరిస్తున్నాం-ఇదిమంచిదికాదు. ఈ జూదభూతానికి ఆశ్రయమిచ్చినవారు తీవ్రవిమర్శలకు, ప్రజాగ్రహానికి గురవుతారు. ఎన్ని వచ్చురి కాపురాల శాపం తగుల్తుందో ఊహించలేము. ఆ నెత్తుటికూటికి ఆశించకండి. నెల్లూరులో కాలుమోపడానికైనా అవకాశంలేకుండా దాన్ని తరిమితరిమి కొట్టండి.

కలెక్టరు ప్రజాశ్రేయస్సును దృష్టిలో వుంచుకుని ఈభూతాన్ని నాశనంచేస్తారని ఆశిస్తాము.

గూడూరు 'జాలీ ఎంటర్‌టైన్‌మెంట్స్' కలెక్టరు ఉత్తర్వును, సర్కిల్ ఆక్షేపణను ఖాతరు చెయ్యకుండా యథాప్రకారం కొనసాగుతూనేవుంది. మరొక వారంరోజుల్లో దీని లైసెన్సు ముగుస్తుందట. అధికార్లు మళ్ళీ దాన్ని పొడిగించకుండా వుండాలి; దాని అంతం చూడగల్గాలి.

వార్ అండ్ పీస్

ప్రొగ్రెసివ్ ఫిల్మ్ అసోసియేషన్ తరపున 22 తేది ఉదయం రంగమహల్లో 'వార్ అండ్ పీస్' ప్రదర్శింపబడుతుందట. మంచిచిత్రం.

గూడూరు హత్యమీద రాష్ట్రపతికి ఫిర్యాదు!

నవంబరు 12 తేది రాత్రి గూడూర్లో జరిగిన పొల్నాటియుల లాజరస్ హత్య రాష్ట్రపతిదాకా పోయింది. హతుడి తల్లి స్వర్ణమ్మ 30 తేది రాష్ట్రపతికొక ఫిర్యాదు చేసుకున్నది. తన కుమారుణ్ణి ఎవరో దారుణంగా కత్తులతో పొడిచి కర్రలతో కొట్టి చంపి, రైల్వే లైనుమీద పడేశారని; సబ్ ఇన్స్‌పెక్టరు, సారాయి వ్యాపారులను విచారిస్తే నిజం బయటపడగలదని ఆమె వ్రాసుకున్నది. పోలీసు ఐ. జి. వగైరా రాష్ట్రాధికారులకుకూడా తెలియచేసుకుంది. ఈ ఫిర్యాదు గూడూర్లో మంచి సంచలనం లేకెత్తించింది! చూద్దాం ఏమౌతుందో!

కొత్త బ్రాంచి



ఫత్తేఖాన్‌పేట (నెల్లూరు) స్టేట్ బ్యాంకి బ్రాంచికి ప్రారంభోత్సవం జరుపుతున్న డాక్టరు గోపాలరెడ్డి. చిత్రంలో ఎడమవైపు టవున్‌బ్రాంచి ఏజంటు శ్రీనివాసులు, ఆర్. ఎల్. రెడ్డి; కుడివైపు కొత్తబ్రాంచి ఏజంటు శ్రీమతి గాయత్రి.

112-ఏళ్ళవృద్ధుని ప్రశాంత మరణం!

కృష్ణాపట్నం వెంకయ్య అనే గూడూరు రైతు 112 సంవత్సరాలు నిండుజీవితం గడిపి, 6 తేది ప్రశాంతంగా రాలిపోయాడు. వెంకయ్యను అందరూ 'కుమ్మరి వెంకయ్య' అనే వాళ్ళు భారత భాగవత భాగాలు అనర్గళంగా అప్పజెప్పేవాడు. అంధత్వం మినహా ఏ అనారోగ్యమూ లేకుండా పరిపూర్ణంగా జీవించినవాడు ఇన్నాడు అవకాశాన్ని వినియోగించుకోలేకపోయామనుకొని, ఆ శతాధిక వృద్ధుని నోట నూరేళ్ళనాటి స్థానిక విషయాలు ఎన్ని వినగల్గి వుండేవాళ్ళమో!

వెంకయ్యకు ఇద్దరు కుమార్తెలు. ఇద్దరు కుమార్తెలు జిల్లాలో ఇనేళ్ళ జీవించిన వ్యక్తి ఇటీవలి కాలంలో మరొకరు లేరు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	1320-00
దొంగనంబర్లు		1100 00
సజ్జలు		2050_00
రాగులు		1550 00
ఉలవలు	తూము	74-00
పిల్లిపెసలు		66-00
పచ్చపెసలు		100-00
మినుములు		104-00
మిరపకాయలు మణుగు		88-00

(2వపేజి కొరవ)

క్యాడా డి. ఎ. హెచ్చిస్తూ డి. కాని డి. ఎ. కూడాలేని అతితక్కువ పెన్షనర్ల స్థితి గమనించడంలేదు. 1974 జనవరినుండి 'లిబర్ లైజ్డ్ పెన్షన్' అమలు చేస్తున్నారు. దానివల్ల ఒక హయ్యర్ గ్రేడ్ టీచరుకు బేసిక్, డి. ఎ. కలిపి లెక్కవేసి చూస్తే రు 100లు వస్తుంది.

కాని దాదాపు 40 ఏళ్ళు హయ్యర్‌గ్రేడ్ టీచరుగా పనిచేసి 1968 లో రిటైరైనవారికి బేసిక్ లో నాల్గోవంతు మాత్రమే పెన్షన్ ఇస్తున్నారు. దానికి డి. ఎ. లేదు. రోజులుచూస్తే మండిపోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో వృద్ధాప్యంలో బాధలు పడుతున్న పెన్షనర్లకు రు 70 కనీసవేతనం నిర్ణయించి, 1969 నుండి ఇచ్చేట్లు చేయకపోతే ఆకలి చావులు తప్పవు.

—ఒక పెన్షనర్

మంచి అవకాశం! మించినదొరకదు!!

క్రిస్టమస్, సంక్రాంతి కానుకలు

ఉచితం

పండుగ దినములలో మా షాపును దర్శించి

గాడ్రెజ్ పెద్దసైజు బీరువా

ఉచిత బహుమతి పొందండి!

ఇంకనూ 10 కన్సొలేషన్ బహుమతులు కలవు.

16-12-74 నుండి

ప్రతి రు 50 ల బిల్లుతోనూ ఉచిత బహుమతి కూపను అడిగి తీసుకోండి.

ఇదిగాక ప్రతి బిల్లుతోనూ మేమిచ్చు అదనపు బహుమతి పొందండి!

జియాజి సూటింగ్స్

అప్రూవ్డ్ షోరూమ్

(ఎయిర్ కండిషన్డ్)

Phone : 1204

"టియారా"

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

పాతశాఖ



కారకాసు (నెల్లూరు) స్టేట్‌బ్యాంకి ప్రాంచి సిబ్బంది సాంస్కృతికోత్సవాలు ఇటీవల వుత్సాహంగాజరిగాయి. చిత్రంలో స్వాగతిస్తున్న వీజంటు పి. రామమూర్తి; ఆతిసులు: ఎడమనుండి- మరోప్రాంచి వీజంటు శ్రీనివాసులు, కాలేజి ఆఫ్ ఎజ్యుకేషన్ ప్రిన్సిపాలు వెంకటస్వామి, అడ్వొకేటు ఎన్. వరాహయ్య, రిజిస్ట్రార్ అడివినాథ్ పిల్లాజిడ్డి ఎం. వి ఆర్. శాస్త్రి.

హైదరాబాదు (మొదటిపేజీ కొరవ)

వెంగళరావు మంత్రివర్గం యీ ఏడాదిలో చేపిన కార్యక్రమాలు విజయవాడ సభలో ఆయన సహచర మంత్రులు బొక్కారావు, వెంకట్రావు ప్రవేశపెట్టడం సమయోచితంగావుంది. మొత్తం ఒక దశాబ్దం తర్వాత ఒక నిర్మలమయిన రాజకీయ వాతావరణం ఏర్పడడం సూచిస్తూంది. మంత్రివర్గం నిర్మించడం, మంత్రివర్గ విస్తరణ రాజకీయ అవసరాల కోసం ఏ పార్టీ నాయకుడయినా చేయాల్సినదే; అందులో ముఖ్యమంత్రి గొప్పతనంగా చెప్పుకోవల్సినదిలేదు. ఏ ఒక్క కులానికో రాజకీయాధికారం కట్టబెట్టేలాగా మంత్రివర్గ నిర్మాణంగాని, ప్రభుత్వ వ్యవహారాలుకాని నడపడం గత దశాదిలో జరగలేదు అని గమనించాలి.

కేంద్రనాయకులు కమ చర్యలవల్ల రాష్ట్రంలో అసమ్మతివర్గం సృష్టించి కారణభూతులయినా ముఖ్యమంత్రి కృషిని హర్షిస్తూనేవున్నారు. ఆయనమార్గాన్ని నిక్కంటకంగా చేస్తూనేవున్నారు. బ్రహ్మానందరెడ్డి కేంద్రమంత్రిగా తీసుకున్నారు; దేశ వ్యవహారాలమంత్రిగా చేస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలియచేశారు. డాక్టరు చెన్నారెడ్డిని ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా నియమించారు. ఆయన సహచరులను మంత్రివర్గంలోకి తీసుకున్నారనే అదికూడా జరిగింది.

అసమ్మతియులు శిఖండిగా అడ్డుపెట్టుకుందామనుకున్న మాజీ ముఖ్యమంత్రి పి. వి. ని, చంద్రజిత్ యాదవ్ స్థానే ఆలిండియా కాంగ్రెసు కార్యదర్శిని చేశారు. అయితే ఇతరరాష్ట్రాలలో ముఖ్యమంత్రులను నిరంకుశులుగా పెరగనివ్వడం కేంద్రప్రభుత్వానికి, కాంగ్రెసు సంస్థలో విపరీతధోరణులకు దారితీయడం కేంద్రనాయకులకు అప్రమత్తతతో వ్యవహరించేట్లు చేస్తోంది. కారణాలు ఏమయినా పండిట్ నెహ్రూ హయాంలో రాష్ట్రాలలో నాయకత్వాలను బిళ్ళంగుగా పెరగనివ్వబట్టే అతుల్యఘోష్, నిజలింగప్ప, పాటిల్, సంజీవరెడ్డి, బహా, బిజూ పట్నాయక్, బ్రహ్మానందరెడ్డి, కామరాజ్, మొరార్జీవంటి నాయకులు పేర్లుపొందగలిగారని తెలుసుకున్నారు. ఈ నాయకులందరిచేతిలోనూ ఏదో ఒకనాడు కేంద్రనాయకులు దెబ్బతిన్నారు. తమ ప్రమేయం, ఆమోదంలేకుండా తమతమ రాష్ట్రాలలో అధిష్ఠానవర్గం ఏమిచేయలేదని ఎన్నిసార్లో రుజువుచేశారు.

మొట్టమొదటిసారి యీ పరిస్థితిని కారుమారు చేసింది గిరి అధ్యక్ష ఎన్నికలో, కాంగ్రెసు రెండుగా విభజన జరగడంలో గోచరిస్తుంది. వ్యధాని ఇందిరాగాంధీ తిరిగి వాతపెట్టింది. దవాత, బ్రహ్మానంద రెడ్డివంటివారు సకాలంలో యీ ప్రమాదాన్ని గుర్తించి సర్దుబాటు చేసుకున్నారు కనుక నేటికీ రాజకీయాకాశంలో మెరుస్తున్నారు.

వెంగళరావు ముఖ్యమంత్రి కాకమునుపే యీ విధానాన్ని అవగాహన చేసున్నాడు ముఖాలను విస్మరించినది ఆ కారణంచేతనే ముఖ్యమంత్రికిష్వతిరేక వర్గం ఉండవచ్చుగాని వారు ఏ పెద్ద నాయకుడికో అంగబలం కాకూడదు అనేదే అధిష్ఠానవర్గం ఉద్దేశ్యం. అందుకే అటు కేంద్రనాయకులగాని ఇటు ముఖ్యమంత్రి కాని ముఖాప్రాతినిధ్యాలు అంగీకరించనిది.

పి. వి. అనుభవం వారి దృష్టిలోలేనిది కాదు. సుమారు రెండు దశాబ్దాలు నిరామాటంగా అధికార ప్రాబల్యంగలవర్గం చూస్తూ ఊరుకోదనికూడాతెలుసు. అంధ్ర ఉద్యమం వెనుకగల అదృశ్యశక్తులు కూడా తెలుసు సామ్యవాద విధానానికి, శ్రేయోరాజ్య స్థాపనకు ఏవర్గానికి అధికారం గుత్త కాకూడదుకదా!

ముఖ్యమంత్రి-కాంగ్రెసుపై తిరుగుబాటు చేసినవారిని; రాష్ట్రస్థాయి సహకారసంఘాలకు ఆ రంగాల్లో అనుభవంలేనివారిని అధిపతులుగా నిర్ణయించారని ఆక్షేపించే వారు; బ్రహ్మానందరెడ్డి తనమంత్రివర్గంలో విజయభాస్కరరెడ్డికి ఆర్థికశాఖ అప్పగించినప్పుడు ఆయనకు గల అనుభవం ఏమిటనేది మర్చిపోతున్నారు. ఏమయినా వెంగళరావు పదవుల వంపకాలలో వర్గభేదాలు పాటించడంలేదు; అభిమానాలు పాటించడంలేదు. నియమింపబడేవారు విఫలవర్గానికి చెందకూడదనేదే కూలం. వేర్పాటువాది, సమైక్యతావాది అనే విచక్షణకూడాలేదు.

అసమ్మతియులు విశాఖ ఉక్కుఫ్యాక్టరీ స్థాపనలో జరగుతున్న జాప్యాన్ని నిరసనగా ఉద్యమాన్ని బలపరచగలరేమోనన్న సూచనగూర్చి మాట్లాడుతూ ఉద్యమాల వల్ల రాష్ట్రం నష్టపోయిందని, ఉద్యమాలు నరపాలనుకొనేవారికి ఏదోసాకు దొరుకుతుందని సమాధానమిచ్చారు ముఖ్యమంత్రి. ఇటీవలి విద్యార్థుల ప్రదర్శనలు ప్రస్తావించి, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సాధనా బాధ్యత ప్రపంచానికివదలి విద్యార్థులు తమ చదువుల పట్ల శ్రద్ధచూపవలసిందిగా వారికి నచ్చచెప్పాడు ముఖ్యమంత్రి. సామరస్య ధోరణిలో సమస్యల పరిశీలనకు, పరిష్కారానికి ఆయన సిద్ధమేనని తెలియచేయడమే కోస్తా జిల్లాల పర్యటన పరమోద్దేశం.

రమ్యమైన
రెండవ వారం
ప్రతిరోజు 3 ఆటలు
జయరామ్ టాకీసు
గూడూరులో

'బాబి'

రిపీ. కపూర్
డింపుల్ కపాడియా
(మిసెస్ రాజేష్‌ఖన్నా)
మొదలగువారు నటించిన
కలరు చిత్రము.

మ్యూజిక్ :
లక్ష్మీకాంత్ ప్యారీలాల్

శ్రీ రామ ఫైనాన్సు కార్పొరేషన్
5/356 శ్రీరంగరాజపురం-నెల్లూరు
బెనిఫిషియల్ -కం- సేవింగ్ స్కీము
30 వ తేదీ 21-11-74
923 బి. యశోదమ్మ – నెల్లూరు.
215 కె. అనసూయమ్మ – నెల్లూరు
1432 ఎ. శ్రీనివాసులమ్మ – నెల్లూరు.
1093 శ్రీనివాసా కటోపీసెన్ ఎ.ఎస్.పేట
1212 ఎన్. పార్థసారథి – నెల్లూరు
శ్రీ రామా స్మాల్ సేవింగ్ స్కీము
23 వ తేదీ 9-12-74
1388 నాగం సుబ్బయ్య – నెల్లూరు.
812 పోతేటి పద్మావతమ్మ – నెల్లూరు

— జనరల్ నోటీసు —

నెల్లూరు సబార్డినేటు జడ్జి కోర్టులో
ఐ. ఎ. 735/1974 ఓ ఎస్. 97/1974
1) కాకర్ల కృష్ణవనాయుడు, 2) వల్లూరు వెంకమనాయుడు. —పిటీషనర్లు
కనుపూరు చెంచురామిరెడ్డి –రెస్పాండెంటు

ఈ నెంబరున పిటీషనర్లు దావాయిలో ముద్దుముడి గ్రామ రైతులకు హక్కుకలదనియు, గ్రామరైతులను సదరు దావా షెడ్యూలు భూములలోనికి ప్రవేశించకుండా యీ రెస్పాండెంటు ఆటంకపరచకుండా ఇంజక్షను యివ్వవలెననియు, సదరు గ్రామరైతులకు తమకు విరుద్ధ ప్రతిబంధకములు చేయరాయు, గనుక సదరు గ్రామస్థులైన రైతులందరి తరపున యీ దావాలో వ్యవహరించుటకు తమకు పర్మిషను యివ్వవలసినదని కోరుము యీ పిటిషను దాఖలుచేసియుండెటందున, సదరు విషయములో ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల తే 31-12-1974 ది ఉదయం 11 గంటలకు యీ కోర్టులో ఖుద్దునగాని, వకీలుద్వారాగాని హాజరయి మీ ఆక్షేపణలను తెలుపుకోవలసినదిగా యిందుమూలమున యావన్మందికి తెలియపర్చడమైనది.

—పి. వి. రమణారెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

జిమీకా రైతు చందా

సంవత్సరం చందా	రు 20–00
6 మాసములకు	రు 11–00
ప్రతి	00–40

ఆరుమాసములకు తక్కువచందా తీసుకొనబడదు.

Wanted Building

The Nellore Town State Government Employee's Co-operative Stores Ltd., No K. 213, Tipparajuvari Street, Nellore, requires a building on rent to conduct it's Business. Immediate offers invited.

Please contact Business Manager.

I. Purushothama Rao,
Business Manager.

వేలము నోటీసు

ఉదయగిరి సహకార భూమితనఖాబ్యాంకు వింజమూరువారి క్రింద షెడ్యూలులో చూపబడిన భూములను తనఖాయుంచి బ్యాంకునకు బకాయినది నందున సదరుబాకి రాబట్టుకొనుటకుగాను ఈ క్రింద విపరించబడిన తేదీలో తనఖాయుంచబడిన భూములను వేలముచేయబడునని యీ దుమూలకముగా తెలుపడమైనది. మిగిలిన వివరములను సేలు ఆఫీసరువానిగాని, లేక సదరుబ్యాంకు సెక్రెటరీవానిగాని సంప్రదింది తెలుసుకొనవచ్చును.

1. బాకీదారుడు: శ్రీ దరూపు సుబ్బరామయ్య తండ్రి వరసయ్య, బావవాడ.

వేలము తేది	స్థలము	ఆస్తివివరం
24-12-74 ప. 11 గం.	ఏపిలగుంట రహదారిబంగ్లా	బావవాడ

స. నెం.	విస్తీర్ణము ఎ-సెం
306-2	3-12
756-బి-1	0-16
756-బి-2	0-95
753-1	2-63
754	6-67

మరియు స. నెం. 754 లో గల బావిలో బాకీదారుని పూర్తిహక్కున్నూ.

2. బాకీదారుడు: శ్రీ మేడా వెంకటసుబ్బయ్య తండ్రి వెంకటసుబ్బయ్య, బావవాడ.

21-12-74 ప 11 గం.	ఏపిలగుంట రహదారిబంగ్లా	బావవాడ
	570-1-1	2-90
	570-1-2	2-36

మరియు స. నెం. 570/1-1 లోగల కపిల బావిలో బాకీదారుని పూర్తి హక్కున్నూ.

3. బాకీదారుడు: శ్రీ బోరెడ్డి సుందరరామిరెడ్డి తండ్రి కొండారెడ్డి, కాకేపల్లి.

30-12-74 ప. 1 గం.	తమిరపాడు పంచాయితి ఆఫీసువద్ద	కాకేపల్లి
	106-12	0-35
	129-5	1-83
	136-2	1-60
	137-2	0-87

మరియు స. నెం. 136-6 లోగల కపిలబావిలో బాకీదారునికిగల పూర్తిహక్కున్నూ.

4. బాకీదారుడు: శ్రీ బోరెడ్డి శివరామిరెడ్డి తండ్రి పెద్దిరెడ్డి కాకేపల్లి

30-12-74 ప. 1 గం. తమిరపాడు పంచాయితి ఆఫీసువద్ద కాకేపల్లి

స. నెం.	విస్తీర్ణ	హద్దులు
129-6	1-82	
136-8	0 13	
137-5	0-31	
128-1	1-01	(తూ) బోరెడ్డి నాగిరెడ్డి (ద) యేలిక పోలయ్య (ప) అనాధీనం (ఉ) అనాధీనం
136-5	0-21	(తూ) కొక్కల లక్ష్మమ్మ భార్య చెంచిరెడ్డి (ద) బోరెడ్డి సుందరరామిరెడ్డి (ప) బోరెడ్డి నాగిరెడ్డి (ఉ) బోరెడ్డి సీతమ్మ
136-1	1-98	(తూ) బావ (ద-ఉ) అనాధీనం (ప) మొలబోటి రామయ్య

మరియు స. నెం. 129-4, 137-3 లో కపిల బావులలో బాకీదారునికిగల పూర్తి హక్కున్నూ.

— బోర్డువారి అనుమతిన —

కె. వెంకటేశ్వర్లు,
కార్యదర్శి,
ఉదయగిరి సహకార భూమితనఖాబ్యాంకు లిమిటెడ్, వింజమూరు.

కావలెను

ఐ.టి.ఐ. మరియు వైర్ మన్ సర్టిఫికేటు గల ఒక ఎలక్ట్రీషియను కావలెను. ధరఖాస్తు క్రింది చిరునామాకు పంపకోరినాము.

సి.వి.సి. మైనింగు కంపెనీ

గూడూరు

స్టాంపులు పోయినవి

ఈ దిగువ వివరించిన స్టాంపులు విడవలూరు నుండి నెల్లూరుకు బస్సులో వచ్చుచుండగా తే 10-12-1973 దిన పోయినవి. ఇవి దొరికినవారు దయచేసి నాకు తెలుప ప్రార్థన.

ఆస్తి విక్రయం చేసినవారు:- మార్కాపురం రత్నమ్మ, దండువారివీధి-నెల్లూరు.

ఆస్తి కొన్నవారు:- కందికట్టు బుజ్జమ్మ భర్త- లేట్ కందికట్టు వెంకటరత్నం, శీమారాముడివీధి, చిన్నబజారు - నెల్లూరు

ఇట్లు,

కందికట్టు బుజ్జమ్మ.

మిద్దెయిల్లు విక్రయమునకు

నెల్లూరు బాలాజీనగరులో 50 అంకణముల స్థలములో రాంపాండుగోడ, అన్నిసౌకర్యములతో — వివరములకు —

ప్రొ॥ హరనాథ్ స్టూడియో

ట్రంకురోడ్డు — నెల్లూరు.

తెనాలి డి. ము. కోర్టులో

ఓ. పి. నెం. 44/74

మేడిద ఆరోగ్యం —పిటీషనరు.

మేడిద ఎసుదయమ్మ —రెస్పాండెంటు.

పై నెంబరు పిటీషనరుకు సెక్షను సర్టిఫికెట్టు యివ్వవలసినదిగా పిటీషను దాఖలుచేసినందున ఎవరికైనను ఆక్షేపణలు వున్నయెడల తే 18-1-1975 ది ఉదయం 11 గంటలకు పై కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల పిటీషనరుకు సక్షను సర్టిఫికేటు యివ్వబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

—సత్తెనపల్లి పేరయ్యశాస్త్రి

పిటీషనరుతరపు అడ్వకేటు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రు 20—00
6 మాసములకు	రు 11—00
విడిప్రతి	0—40



కవితాపయోనిధి- చైతన్యసారథి ★ శ్రీ దాశరథి

శ్రీ ఆర్. అనంతపద్మనాథరావు ఎం. ఎ.

[దాశరథి కవితాసంపుటి 'తిమిరంతో సమరం' కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందింది; 'బుక్ ఆఫ్ ది ఇయర్' అనిపించుకుంది. ఈ గౌరవం పొందిన దాశరథిని అభినందిస్తూ, ఈ వ్యాసం ప్రకటిస్తున్నాము. —సం.]

నాటికీ నేటికీ తెలుగునాట కాంతిపతాక లెత్తిన కవితాపయోనిధి దాశరథి. దాశరథి గళం అనర్గళం; ఉపన్యాసం నయాగరా జలపాత విన్యాసం. పీడిత ప్రజావాణికి "మైక్" అమర్చి అరవాదులకున్ వినిపించ చేయాలన్నదే వీరి సంకల్పం. 45 వసంతాలు నిండిన దాశరథి కృష్ణమాచార్య గారు నైజాం సంస్థానంలోని గూడూరులో జన్మించారు. నిజాం నవాబు బ్రిటీషు సామ్రాజ్యవాదులకు తలవొగ్గి తెలుగు దేశాన్ని ముక్కముక్కలుగా చేశాడు. తెలంగాణా ప్రాంతాన్ని అఘాయిత్యాలతో అన్యాయాలలో ముంచెత్తివేశాడు. నియంతృత్వాన్ని కొనసాగించి కులమత తారతమ్యాలతో పాలనం చేశాడు. ప్రజల బాగోగులను పరిశీలించక తన యిష్టం వచ్చినట్లు పరిపాలన సాగించాడు. రాక్షసులైన రజాకార్ల మూకలతో, స్వప్రయోజన మతాభిమానియైన నిజాం నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల విముక్తి కోసం, స్వేచ్ఛా జీవనం కోసం ఎందరో యువకులు మాతృభూమికోసం ప్రాణాలర్పించడానికి సంసిద్ధులై నడుంకట్టారు. రెండు పదులు నిండని మన కవితాశరథి దాశరథి నైజాం తిరుగుబాటు ఉద్యమంలో నిప్పుకవ్వలా ఎగిసిపడ్డాడు. కేవలం కవితలో కాలక్షేపం చేయక ఉద్యమంలో పాల్గొని 47-48 లో నిజామాబాదు జైల్లో కారాగారశిక్ష అనుభవించారు. తెలంగాణా అంటే దాశరథికి మక్కువ ఎక్కువ.

ఓ నిజాము పిశాచమా! కానరాడు
నిన్ను బోలినరాజు మాకెన్నడేని
తీగలనుతెంపి యగ్నిలో దింపినావు.
నా తెలంగాణ కోటిరత్నాలవీణ.
నా తెలంగాణతల్లి కంజాతవల్లి!

అని ఉప్పొంగిపోయాడు. 'నరపతులకెల్ల ఘోర దానవుడు వీడు' అంటూ నిజాము నవాబుపై అగ్నిధార కురిపించాడు.

పడతుల మానాలుదోచి,
గడగడమని హుంకృతాగి
జడియక కూర్చుండినావు,
దగాకోరు, బడాచోరు,
రజాకారు పోషకుడవు,
పూరిగుడిసెలకు అగ్గిపెట్టి
ఇళ్లన్నీ కొల్లగొట్టి, తల్లిపిల్ల కడుపుకొట్టి
నిక్కినదుర్మార్గమంత
నిరాధృత, నిరాధృత.

అని కసిగా అన్నాడు.

విషము గుప్పించినాడు, నొప్పించినాడు
మానినీమానరాజ మన్మథున్మాలబూచా.

అని ఒక విసురు విసిరాడు. ఎముకల్ నుసిచేసి, పొలాలుదున్ని భోషాణముల్ నవాబునకు స్వర్ణమునింపిన రైతుదే తెలంగాణము, రైతుదే. ముసలినక్కకు రాచరికంబు దక్కునే? "నెత్తుటి ధారవోసిన నిశ్శబ్దవేళ మానిత్తుల్ నిసుకుల్ తెలంగాణ భూమి" అని వీరోచిత సంభాషణలు వివరించారు. రుద్రవీణామీటి ప్రజను మేల్కొల్పి అగ్నిధారలో నిజాంనవాబును గద్దెదించి మహోంద్రోదయాన్ని పునరవం చేసి గాలిబ్‌గీతాల నాలపించి చలనచిత్రాకాశంలో ధ్రువతారగా వెల్గొందుచూ తమిళనాడు ఆకాశవాణిలో కొంతకాలం పనిచేశారు. ఆయన ఒకచోట-

'దానవులనంతమొందింప నేనగూడ
రామకృష్ణావతార ధారణముసేతు'!

నని ఆంతర్నాదంగా పలికిన వామనావతారమూర్తి. విశాలలోకాన్ని విడగొట్టి దేశాదేశాలుగా తన్నుకచస్తున్నారు; ఎక్కడి అన్యాయాలు! అన్నది దాశరథి ఆవేదన. నరులంతా యేకమై సురలోకం నిర్మించండని సందేశం.

రెండున్నర దశాబ్దాలనాడు నిజాంపై జరిగిన పోరాటాల కెరటాలమీద అభ్యుదయ కవితా తీరానికి తుఫానులా కొట్టుక వచ్చినవాడు దాశరథి. తెలంగాణా కవులలో అతిరథి. తెలుగు కవులలో మహారథి. సత్కవితా పయోనిధి.

—కొరవ 11వ పేజీలో

ఉన్నమాట

[4వ పేజీ కొరవ]

డింప బడుతాడో, ఆ వ్యక్తినే బ్రహ్మాండమైన మెజారిటీతో ఎన్నుకుంటున్నారు జనం; ఆ వ్యక్తికి వ్యతిరేకంగా గొంతుచించుకున్నవారి పరువు తీస్తున్నారు దీనికి ఏమి భాష్యం చెప్పుకోవాలి? ఎన్నికైన తర్వాత ప్రజల ముఖం చూడకుండా, మళ్ళీ ఎన్నికల సమయంలోనే దర్శనమిచ్చే వ్యక్తిని ఎన్నుకుంటున్నారు. దీనికి ఏమి వ్యాఖ్యానం చెప్పుకోవాలి? ప్రజల తీర్పుతో అధికారానికి వచ్చేవారు, దాన్ని విశృంఖలంగా చెలాయించడం సహజం. ఇందిరాగాంధీయే కాదు, ఇంకెవరొచ్చినా అంతే. ప్రభుత్వ నిరంకుశ వైఖరితో విరక్తుడైనానని చెప్తున్న వాజ్‌పాయ్ అయినా అంతే పిమ్మో! ప్రజల్లో అజ్ఞానమేకాదు, అవకాశవాదం కూడా వుంది; ఆలోచన లేకపోవడమే కాదు, గాలికి కొట్టుకపోవడమే ఎక్కువగా వుంది. ఇరవైఏళ్ళ ఏళ్ళవాళ్లు ఓటర్లయితేనే యిట్లుంటే, పద్దెనిమిదేళ్ళ వాళ్ళుకూడా ఓటర్లయితే మన ప్రజాస్వామ్యం ఇంకెంత శోచనీయమానంగా వుంటుందో! ప్రజలకు ప్రాతినిధ్యం తక్కువైన దువల్ల కలుగుతున్న అనర్థం కాదిది; వారికి విచక్షణాశక్తి లేకపోయినందువల్ల సంభవిస్తున్న చెడు ఇది!

పార్టీలకు వచ్చే ఓట్లకు ఐట్టి సీట్లు సంపాదించుకునే దృష్టితోనే ప్రతిపక్షాలవారు ఎన్నికల సంస్కరణలనుగూర్చి ఆలోచిస్తున్నట్లున్నదికాని, ఓటింగు తీరు తెన్నులను గూర్చి పట్టించుకుంటున్నట్లులేదు. నేటి ఓటింగు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబమని అంగీకరించగలమా? అంగీకరిస్తే, ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళన అమాయికత్వం క్రిందకురాదా? ఏమైనా ఎన్నికల ఫలితాలకు - తర్వాతి పరిస్థితులకు సంబంధం వుండటంలేదు. వాటి రెంటికీ సమన్వయం వుంటేకాని, ప్రజాస్వామ్యమనేది విజయవంతంకాదు. ఇందిరాగాంధీ పోవచ్చు, వాజ్‌పాయే రావచ్చు; కాని దేశంలోని నేటి పరిస్థితుల్లో ఎవరొచ్చినా వారింతే. కేవలం మోజుతో వ్యామోహంతో ఓటింగు జరిగినంతవరకు ఈ గందరగోళాలు తప్పవు.

నేటి అస్తవ్యస్త, నిస్సహాయ పరిస్థితులకు శ్రీ వాజ్‌పాయ్‌కాదు; ఎందరో విరక్తి చెందుతున్నారు. రాజకీయంగాకాని, మరొకరంగంనుండికాని సన్యాసం స్వీకరించడం మంచిదనుకొంటున్నారు. దేశపరిస్థితులు అవిధంగా వున్నాయి! వాజ్‌పాయ్ ప్రభుత్వ వైఖరికి విసుగెత్తి రాజకీయ విరాగి కాదలుస్తున్నాడు. జై ఆంధ్ర వుద్యమంలో ప్రజల వెర్రి చూచి నామటుకు నాకు పత్రికా వ్యాసంగమంటే రోతపుట్టింది; వదిలివేసి ఇంట్లో కూర్చుందామన్నంత విరక్తి కలిగింది. బాధ్యతలు ఆ స్వేచ్ఛ నివ్వలేదనుకోండి! జై ఆంధ్ర వుద్యమమేకాదు; చిత్తశుద్ధి కలిగిన పత్రికా రచయిత అటువంటి సందర్భాల నెన్నిటినో అనుభవించవలసి వస్తున్నది. ప్రజాస్వామ్య విజయమనేది కేవలం అధికారానికి వచ్చేవారిమీదనేకాదు; బాధ్యతగల ప్రతిపక్షాలమీద, జనజాగృతి మీదకూడా ఆధారపడి వుంటుంది. కాదంటారా? ——

శివారెడ్డి పద్యాలు

తిరుపతి పోలీసు

వేగానివేళ కాలేజీస్తూడెంట్సు
సేవజెయను రామదీలుకరెన్నొ
యుగిరిపచ్చివ్రాలె దిగువతిరుపతి చాల్నీ
మిద్దెపైన గదిలో కొద్దిరెంటు!

చూచిపోర్చలేక నూపరింటెండెంటు
రెడ్డిటినీ, ఎంతపెద్దమనిషి!
గ్రుడ్డులెజ్జలేసి గూడ్డోనిసపుల్ని
బయటపడరిమె చెలిచె బ్రతుకు దెరువు!

సారక్రాంతి ధర్మసత్రాలు పెట్టొచ్చు,
జూదమాడవచ్చు కాదుతప్పు,
కడుపుకోటకు ఎవరు కక్కుర్తిపడరాదు
పెట్టిదొరతనమ్ము పెత్తనాల్పు!

ధర్మసూత్రముంది దైవసాన్నిధ్యంలో
చేసినట్టితప్పు పెద్దక్రింద
అందనెయ్యరాదు, ఇదినేరమేగాదు
పోలిసోడు పెద్దపోకిరోడు!

మానవజన్మము ఎస్పి!
పోనీ మన పెండుకొచ్చె, పోలీసోడం
సేనే ప్రజలకు ద్వేషము,
దేనికి ఎదురీత? అన్నిదేశాలింతే!

ఒప్పుకోనిచేస్తె తపదారవపోతుంది
ఏది తప్పుగాదు ఎప్పుగాని!
బాధపెడితె మానభంగమ్ముగావిస్తె
నేరముపనిపత్తు సారమిదిర!

ఢిల్లీ ఎఱ్ఱకోట

ఇందిరమ్మపైకి యెగదోలసాగారు
చాటుమాటు దొడ్డ సాహుకార్లు
వుడుకుమెడుకు తగదు, వెళ్లిండికొన్నాళ్లె
అడ దొరతనమ్ము అప్పుదేటు!

పెద్దపెద్దతలలు పేదీదిగినారు
పార్లమెంటుగోల ప్రతిదినమ్ము
ఆపాతమ్మకొల్వు అగ్నిగుండమైంది
ఎగులాలితోట ఎఱ్ఱకోట!

పదవులంటేఆశ పదవంటె ఆపేక్ష
పడనివాడులేడు పుడమినేడు,
ప్రాయమినిప్పు కొల్వు పాల్కోవ, దొస్తారు
అందరానివండ్ల కజ్జులయ్యె!

ఎగిరి పక్కపారె యెక్కాలనంటారు
అందలాన్ని ప్రజకు ఆశచాస్తి
యిూర్ష్యమెండు ప్రగతికిది అంతరాయమ్ము
కుమ్ములాట వనకు క్రొత్తగాదు!

చేరినాయి చుట్టు పెద్దగద్దములకొన్ని
పైన పంచదార, లోన విషము
వుప్పు గంతులేసి పూలికోవద్దావు
ఇందిరమ్మ! గట్టుకింక రావు!

స్విస్సు బ్లేడు

మంగలాయ్న రేటు మరికాస్తపెంచాడు
యేగ కదిని తూగ
స్విస్సుబ్లేడుగొన్న, చెంచిడి నాపేసు
బుగ్గలన్నిగాట్లు తెగ్గకరవు!

దోసకారి బ్రహ్మ మీసాలగడ్డాలు
పెట్టనేల తిరిగివుట్టనేల?
మూతిగోకబోతె మూనాక్కకోకతూరి
పేదు ముదిరినాక పెద్దబాధ!

రామిరెడ్డి వర్ధంతి

దీగ తనువు దివికి వేంచేసి టియ్యాటు
ఆయె వత్సరమ్ము అంతగావ్వ
దాత కీర్తిమూర్తి దర్శిలా గనపళ్ళ
తెలుగునాట, అంత తేలికాంక!

నరోరా నిర్ణయాలు

(3వ పేజీ కొరవ)

ప్రజల హృదయాన్ని తాకవు. ప్రజల కోర్కెలు గొప్పవి; సంపూర్ణ విప్లవం వారి లక్ష్యం; నూతన సమాజాన్ని నెలకొల్పడం వారి ధ్యేయం; నూతన సామాజికార్థిక వ్యవస్థ వారి గమ్యం దానికై త్యాగాలు చేయడానికి యువజనులు పూనుకున్నారు."

ఇంకా వినండి: "మెజారిటీ రాగానే రాజకీయపక్షాలు సమస్యలను పరిష్కరించగలవా? ఐతే, ఇప్పుడు మెజారిటీ వున్న రాజ్యం ఎందువల్ల విఫలమైనది? 1967లో ఇతర పక్షాలకు అవకాశం వచ్చినప్పుడే మైనది? అందువలన, మేము సంపూర్ణ విప్లవం తెచ్చే ఉద్యమాన్ని బలపరుస్తాము. ఈ పోరాటాన్ని వ్యాపింపజేస్తాము, విస్తారంగా చేస్తాము, పదండి ముందుకు. ఎన్నికలు అప్రధానవిషయం. మునుపటి తప్పిదములను మనం చేయరాదు. రాజకీయశక్తుల బల్లికలు, కలయికలు ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొన్న విషమస్థితికి చికిత్స చేయలేవు." ——

పంచాంగం

మార్గశిరమాసము

74 డిశంబరు 14 తేది మొదలు 75జనవరి 12 తేది వరకు మార్గశిరమాసము.

ధనుర్మాసము

74 డిశంబరు 16 తేది మొదలు జనవరి 14తేది వరకు ధనుర్మాసము పండుగనెల.

మూలకార్తె

డిశంబరు 16తేది ఉదయం 8-46 గంటలకు మూలకార్తె ప్రవేశం.

పెళ్ళి ముహూర్తములు

డిశంబరు 19, 20, 27 తేదిలు పెళ్ళి ముహూర్తములు.

డిశంబరు తిథులు

14 శని	మార్గశిర శుద్ధ పాడ్యమి	రా. 9-49	గం.వి.
15 ఆది	విదియ	రా. 10-59	,,
16 సోమ	తదియ	రా. 12-31	,,
17 మంగళ	చవితి	రా. 2-17	,,
18 బుధ	పంచమి	తె. 4-13	,,
19 గురు	షష్ఠి	తె. 6-13	,,
20 శుక్ర	సప్తమి	పూర్తి	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

దేవదాసు సోదెలోకికూడా రాలేదు!

రెండు సమీక్షలు

శరత్‌బాబు వంగనవలా సాహిత్యంలో అందచేసిన చెయ్యి. వారి సాహితీకలం నిర్మించిన ఒక విషాదభవనం "దేవదాసు" నవల. ఆ నవలను యింతవరకు హిందీలోను, తెలుగులోను కలసి నాలుగుసార్లు చిత్రంగా నిర్మించారు. ఇప్పుడు శ్రీ విజయ కృష్ణ మూవీస్ పతాకంక్రింద ఐదవసారిగా దేవదాసు చిత్రాన్ని రంగుల్లో నిర్మించి సమర్పించాడు నటుడు కృష్ణ. ఇన్నిసార్లు చిత్రంగా నిర్మించబడిన కీర్తి యింతవరకు ఒక్క "దేవదాసు" నవలకే దక్కిందను కుంటాను.

"దేవదాసు" నవల గంభీరమైన ఒక విషాదగాథ. నవల ముగింపు చదివిన పఠితపాఠకుని నేత్రాలు దుఃఖంతో, సానుభూతితో కన్నీరు కారుస్తాయి.

దేవదాసు జమీందారు బిడ్డ, పార్వతి పక్కింటి పేదరాలు. ప్రేమ దరిద్రరిమధ్యదిన్నవాటిను-ది గాఢంగా పెనవేసుకుంటుంది. పెళ్ళీడు వచ్చేప్పటికి అంతస్తులు యిద్దరినీ వేరుచేస్తాయి. పార్వతి ఒక ముసలి జమీందారు భార్య అవుతుంది. దేవదాసు భగ్న హృదయంతో బ్రాందీకి బానిసవుతాడు. త్రాగుడు అతని ఆరోగ్యాన్ని కృంగదీస్తుంది. చివరన పార్వతికి యిచ్చినమాట ప్రకారం ఆమెను చూడాలని ఆమె వుంటున్న వూరుకు ప్రయాణం సాగించి, ఆ మె వున్న వూరుచేరుకొని, ఆమెను చూచేలోగానే తన జీవితప్రయాణం ముగిస్తాడు.

ఈ చిత్రానికి స్క్రిప్టే, దర్శకత్వం వహించిన విజయనిర్మల దాన్ని సన్నివేశాలను నవలలోనే అనుసరించింది. కాని సన్నివేశాల నిర్మాణంలో బరువు కనుపించలేదు. అనవసరమైన సన్నివేశాలు ఒక్కడక్కడా వున్నాయి. విజయవల్ల చిత్రంపాడవు పెరిగి వినుగెత్తించటం తప్ప మరే ప్రయోజనమూ కనుపించలేదు, ఎంతో బరువుగా వుండి ఏడిపించవలసిన దివిరిపుట్టం రెండులా తేలిపోయింది.

అవశకునాలు మోసేదుకు పాలు దొర్లిపోవటం, దీపం ఆరిపోవటం యిలాంటి దాలా పాతసరుకు. గతదిపోయిన సన్నివేశాలను మాటిమాటికి మాటల్లోనో, ఫ్లాష్‌బాక్‌లోనో చూపటంగూడా పాత సరుకే దర్శకురాలి ప్రతిభ చిత్రంలో ఎక్కడా చెప్పుకోదగ్గంతగా కనుపించలేదు.

అత్రేయ మాటలు అక్కడక్కడా బాగున్నాయి ఆరుద్ర పాటలు గొప్పగాలేవు మరలా వినతగినపాటగాని ఆసోట యినోటా పాడుకోతగిన పాటగానిలేదు. రమేష్‌నాయుడు సంగీతం రుచించలేదు.

ఇక నటనకువస్తే, దేవదాసు పాత్రలో కృష్ణ నటన చాలా వెలితిగావుంది. ముఖ్యంగా త్రాగుడు సన్నివేశాల్లో చాలా జుగుప్సాకరంగావుంది విజయనిర్మల పార్వతిగా సరిపోలేదు. కృష్ణ,విజయనిర్మలయింతవరకు ఏ చిత్రంలో బాగానటించారుగనుక యీ చిత్రంలో చక్కగా నటించివుంటారని ఆశించగలం? విజయనిర్మల మగాడి గొంతు కృష్ణకు, కృష్ణ ఆడగొంతు విజయనిర్మలకు అమ్మివుంటే ఎంతో బాగుండేది.

ఈ చిత్రంలో దేవదాసు, పార్వతి పాత్రలుతప్ప మిరో రెండు ముఖ్యపాత్రలున్నాయి. అవి చంద్రిముఖి, భగవాన్ పాత్రలు. చంద్రముఖిగా జయంతి రాణించలేదు.

—కొనవ 10వ పేజీలో

సంచలనాత్మకమైన కానుక!

గిద్దలూరు గోపాలరావు

శరత్ "దేవదాసు" ఎందరు ఎన్ని సార్లు తెరకెక్కించినా, సమర్థవంతమైన దర్శకత్వం, నటన వుంటే, ఎప్పుడైనా ప్రేక్షకులను ఉర్రూతలూగించగలదు. పవిత్ర ప్రేమకు అంతస్తులు లేవనే సంస్కారం ప్రదర్శించినా, జమీందారీ దురుసుతనంవల్ల, క్షణికదౌర్బల్యం వల్ల, పిసినితనంవల్ల వరిస్థితులు తారుమారై, భగ్న ప్రేమికుడుగా మారి, అమర ప్రేమకే అసువులర్పించిన "దేవదాసు" పాత్ర శరత్ కలంనుండి ఏ ముహూర్తాన వెలువడ్డదోగాని, ఆ పాత్రకు ప్రజాహృదయాలలో ఈనాటికీ, ఏనాటికీ పదిలమైన స్థానం వుంది-వుంటుంది.

తెలుగు సినిమాకథలసి ఒకేమాసలో వున్నట్టు ప్రేక్షకులు గోలపెడ్తున్నా, ఒకసారి చిత్రంగా రూపొందింది కథనే-అందులోనూ "దేవదాసు"కు ప్రాణప్రతిష్ఠ చేసిన నాగేశ్వరరావుకు "మరోపేరు"గా స్థిరపడిన కథను-తిరిగి చిత్రంగా రూపొందించడం నిజంగా సాహసమే!

ఒకపాత్రకు ఒక్కరే అర్హులా; అది వారికోసమే సృష్టించబడింది; మరొకరు సరిపోరు-అనడం చరిత్రను విస్మరించడమే అవుతుంది. ఎందరో మహానటులు ఎన్నోపాత్రలకు తామేసరి అనిపించుకున్న

ఎం. వి. ఎన్. ప్రసాద్

తరువాత, తిరిగి ఆ పాత్రను తదనంతర తరంలోని నటుడు నిర్వహించి "సెహబాష్" అనిపించుకున్న సందర్భాలు ఎన్నిలేవు? అది గుర్తుంచుకోవలసిన సత్యంకదా?

వేదాంతం రాఘవయ్యతో విజయనిర్మలను, సముద్రాల-మల్లాది వారలతో ఆత్రేయ-ఆరుద్రలను, సుబ్బరామన్‌తో రమేష్‌నాయుడ్ని, పుంటసాలతో బాలసుబ్రహ్మణ్యాన్ని, అన్నిటికీ మించి నాగేశ్వరరావుతో కృష్ణను పోల్చడం ఉచితంకాదనే అనాలి ఎందుకంటే, ఎవరి ప్రత్యేకతలు వారికున్నాయి.

శరత్ నవలకు పరిపూర్ణ రూపకల్పన చెయ్యడంలో దర్శకురాలు విజయనిర్మల కృతకృత్యురాలైనదనటంలో అతిశయోక్తి లేదు. సెట్టింగుల్లోనూ, కెమెరా దిక్కరణలోనూ, ఆకర్షణలు విరజిమ్మటంలోనూ, సున్నితమైన భావాలను తెరకెమువదించడంలోనూ ఆమె నిశితమైన ఆలోచనకు, ఆధునిక అభిరుచులకు కలర్, సినిమాస్కోప్‌లు బాగా దోహదం చెశాయి. ఆత్రేయ మాటలు సాభిగా, అర్థవంతంగా సాగాయి. భావగేయరచనలో సిద్ధహస్తుడైన ఆరుద్ర పాటలు-ముఖ్యంగా దేవదాసు విషాదగీతాలు-అత్యంతంగారాణించని చెప్పకతప్పదు. "జీవితం ఏమిటి?" "ఇది నిశీధసమయం" పాటలలోని సాహిత్యపు విలువలు అజరామరంగా వున్నాయి. సముద్రాల-మల్లాది రచనలలోని వలాయన వాదవు పాలును కొంత తగ్గించి, వేదాంతభావాలనుపోడించి ఆరుద్ర రచించిన తీరు స్థూలనీయం. రమేష్‌నాయుడు చేసిన పాటలు చిత్రాని కనుగుణంగామాత్రం వున్నాయి. సంగీతపరంగా "పాపగించిదొరగారికి" "చల్లరే చెలిచల్" చక్కగా వున్నాయి. కాని, చిత్రంలో విషాదానికి పరాకాష్ఠ, ప్రేక్షకులు అత్యుత్సాహంతో వినడానికి కుతూహలం పడిన "ఇదినిశీధసమయం" పాట ట్యూన్ చెయ్యడంలో సంగీతదర్శకుడు తగిన దూరవ తీసుకోలేదు. ఒకసారి ప్రజాదరణ పొందిన పాటను తిరిగి ఎట్టా ట్యూన్‌చేస్తే ఏమవుతుందోనన్న సంఘర్షణ ఈ పాటలో మనకు వ్యక్తమవుతుంది. నేపథ్యసంగీతం చిత్రానికిప్రాణంపోసింది. ముఖ్యంగా దేవదాసు చిట్టిచివరి బండి ప్రయాణంలో రమేష్‌నాయుడి నేపథ్య సంగీతం చిరస్మరణీయంగా వుంది; ప్రేక్షకుల కంటతడిపెట్టిస్తుంది. అదీకాక రైలులో దేవదాసు బెనిన్ దగ్గరకు వెళ్ళి

—కొనవ 10వ పేజీలో

యంగ్ ఫ్రండ్స్ అసోసియేషన్

వింజమూరు — నెల్లూరుజిల్లా

వింజమూరులో యంగ్ ఫ్రండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యమున నెల్లూరు, ప్రకాశం జిల్లాల స్థాయిలో 1975 సం॥ జనవరి 8, 9, 10 తేదీలలో కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించబడును. పాల్గొనదలచినవారు డిసెంబరు 31 తేదిలోపల ఈ క్రింది అడ్రసుకు టీముపేర్లను, ప్రవేశరుసుమును పంపవలెను. ఉచిత వసతిసౌకర్యము కలదు.

ప్రతి గేముకు మొదటి బహుమతి రూ 116
రెండవ బహుమతి రూ 58

విన్నర్స్‌కు ప్రత్యేక బహుమతులు కలవు.

ప్రవేశ రుసుము

కబడ్డి	7 గురు	రూ 5
బాల్ బ్యాడ్మింటన్	5 గురు	రూ 5
వాలీబాల్	6 గురు	రూ 5

మిడదాలచంద్రశేఖరరెడ్డి, సెక్రటరి
యంగ్ ఫ్రండ్స్ అసోసియేషన్
వింజమూరు (వయా) కావలి — నెల్లూరుజిల్లా.

వినదగు వార్తలు

పరిశ్రమ తరలింపు ప్రభుత్వ తలంపు

తెలుగుచిత్ర పరిశ్రమను హైదరాబాదుకు తరలించాలనే ప్రయత్నాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందుకు సంతోషించాల్సిందే గతనెలలో సినీ ముఖ్యులు కొందరు హైదరాబాదు వెళ్ళి ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు.

ఇది ఒక్కరోజా, ఒక్క సంవత్సరంలో అయ్యేదికాదు మద్రాసులో పరిశ్రమ బలపడ్డానికెన్నేళ్ళు పట్టిందీ మనకు తెలుసు. ప్రభుత్వపరంగా జరిగేకృషి నిరాటంకంగా నిష్పారామంగా జరిగినేనే సత్ఫలితాలుంటాయి అధికారంలో వున్నవారి ఆలోచనలను బట్టి పథకాలు మారుతుంటే, లేదా మానుకుంటే-పరిశ్రమలోనివారికి విశ్వాసం ఎట్లా ఏర్పడ్తుంది?

ఇరవయ్యేళ్ళ పథకాన్ని రూపొందించుకుని, దాన్ని సమగ్రంగా అమలుజరిపితే హైదరాబాదులో సినిమాపరిశ్రమ నిండుతుంది. ప్రభుత్వం చెయ్యాల్సింది చాలావుంది. సౌకర్యంతో స్టుడియో నిర్మించినవారికి అన్నివిధాలా ప్రభుత్వం చేయూతయివ్వాలి. చిత్ర నిర్మాణవ్యయంతగ్గే అవకాశాలేవైనా ప్రభుత్వం కల్పించగల్గితే అదొక ఆకర్షణ అవుతుంది. పోతే, ముడిఫిలిం వగైరావిషయాల్లో ఏవైనాసౌలభ్యాలు, సౌకర్యం ఏర్పర్చగల్గాలి

మొత్తంమీద ఏదో ఒక బలమైన ఆకర్షణ కనపడందే పరిశ్రమ హైదరాబాదుకు తరలిరావడం జరగదు ఊర్కే మాటల్లో, చర్చల్లో జరిగేపనికాదిది. అంతప్ర. ప్రభుత్వం దిక్సూచిపరిశ్రమకు గట్టిమేలు తలపెట్టుతుందనే నమ్మకం పరిశ్రమలోని వారికి కల్గాలి ఇప్పటిదాకా యిట్టాంటి సూచనలేం కనపడ్డంలేదు

రాజబాబు కథ-ఎవరికి వారే!

నటుడుగా కాస్త నిలదొక్కుకోవాలేగాని అతడు చెయ్యలేని పనంటూ వుండదు నిర్మాత అవుతాడు, దర్శకుడు కాగలడు; ఇంకా మాట్లాడాల్తే కథకుడుగాకూడా అవతారం ఎత్తగలడు! తెలుగులోకంటే హిందీ రంగంలో ఈ లక్షణం వివరీతంగా కనపడ్తుంది. వీరిలో రాజ్‌కపూర్, దేవానంద్ వగైరా అగ్రశ్రేణి నటులు కథకులుగామారి సినిమాలు తీసెయ్యడం చూస్తున్నాం.

పాయిపైరు

ఎలెక్ట్రానిక్కు

'రసిక'

ఎలెక్ట్రానిక్కు అంటే
ఏమిటో అనుకుంటిరో
ఎలెక్ట్రానిక్కు అంటే
మీరూ, నేనే.

మనగొప్ప మనంచెప్పుకొనేటప్పుడు
మనమంతా పవర్‌ఫుల్ బ్రెయిన్స్‌టర్లం.
ఒరులోట మమతమనత వినేటప్పుడు
మనమంతా పవర్‌ఫెక్ట్ రసికవర్లం.
ఎదుటివ్యక్తిననుక్షణం
గమనించే హైరేంజి రేడార్లం.
మాలాభాను పరపరా తెక్కచేయకోగల
హైస్పీడు కంప్యూటర్లం.
ఎలక్ట్రానిక్కు అంటే
ఏమంటోడు
మీరూ, నేనే.

మన రాజబాబుగూడా అంతటి వాడని పించుకోబోతున్నాడు తాను నిర్మిస్తున్న 'ఎవరివారే యమునాతీరే' చిత్రానికి అతడే కథ రాశాట్ట! మరొకర్ని హింసించడం ఎందుకులెమ్మనుకున్నాడేమో!

మంచి దర్శకుడుగా గుర్తింపు పొందుతున్న దాసరి నారాయణరావు ఆకథనెట్లా తెరకు అనువదిస్తాడో త్వరలోచూడగలం!

పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ బహుమతులు

2 వ డ్రా 1975 జనవరి ఆఖరులో

బహుమతుల విలువ : రూ 20,50,000

బహుమతుల సంఖ్య : 11,116

1974 ఏప్రియల్ నుండి సెప్టెంబరు దాకా పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో మీరు రు 200 లు బ్యాలెన్స్ వున్నట్టయితే ఈ డ్రాలో పాల్గొనేందుకు మీరు అర్హులు.

పోస్టాఫీస్‌లో మీ సేవింగ్స్ బ్యాంక్ ఖాతారు కోడ్ నంబరు ప్రదర్శనలో వుంది. డ్రాలో ఈ కోడ్ నంబరును వాడుతారు.

అందువలన బాలెన్సులో మీ నంబరు లేకపోతే డిసెంబరు 31 లోగా ఆ విషయాన్ని పోస్టుమాస్టరు దృష్టికి తీసుకరావలసి వుంటుంది

నేషనల్ సేవింగ్స్ కమిషనర్
పోస్టుబాక్స్ నం. 96, నాగపూర్
జాతీయ పొదుపు పెంపొందించే వ్యవస్థ.

Davp 74/353

రైతాంగానికి ఒక విజ్ఞప్తి

మనకు మొలగొలుకును ప్రసాదించిన వరి పరిశోధనా కేంద్రం అభివృద్ధికి ఎకరాకు రూపాయ ఇద్దాం; దాని ఋణం తీర్చుకుందాం!

నెల్లూరు వరి పరిశోధనాకేంద్రాన్ని గూర్చి ఈమధ్య అప్పుడప్పుడు వ్రాయడం జరుగుతున్నది. ఇదివరకులేనిశ్రద్ధ, ఆసక్తి దీనిపట్ల హఠాత్తుగా కల్గిందే అని మీరను కుంటారు నిజమే; ప్రభుత్వం విస్మరించి నట్లే, ప్రజలమూ దీనివిషయం పట్టించుకో లేదు. క్షమాపణ చెప్పుకోవలసిన సంగతే మరి!

వరి పరిశోధనాకేంద్రం మంచిస్థితిలో లేదు. భవనాలు లేవు; క్వార్టర్సు లేవు; తగిన పరికరాలు లేవు; వసతులు లేవు. అభివృద్ధికి అవకాశమేలేదు. దాదాపు నాలుగు దశాబ్దాల వయస్సు కలిగిన ఈ సంస్థ ఈరూపంలో వుండడం ప్రభుత్వం సంగతి పోనిండి, మొలగొలుకు, సాగుచేసే రైతులకు ప్రతిష్ఠాకరమైన విషయంకాదు.

ఈనాడు జిల్లాలోని ఐదారు లక్షల ఎకరాలలో మొలగొలుకు పండిస్తున్నా మంటే; దానివల్ల వేలాది రైతుకుటుంబాలు పచ్చగా వున్నాయంటే; దానివల్ల జిల్లాకు, మనకు పేరు ప్రఖ్యాతులు కలిగాయంటే ఈ పరిశోధనాకేంద్రం పుణ్యమే. మన సన్నమొలగొలుకు కాని, బుడ్డ కర్ర మొలగొలుకులు కాని, ఈనాడు నూటికి 99 పాళ్ళు సాగవుతున్న బక్కహెచ్ 9 కాని ఈపరిశోధనాకేంద్రం సమర్పించినవరకాలే. అంటే నెల్లూరు రైతాంగం అస్తిత్వానికి రిసర్చి స్టేషన్ కృషి, సేవలే కారణమన్న మాట. రైతులోకానికి ఇంతగా సేవచేసిన పరిశోధనాకేంద్రాన్ని అభివృద్ధి పరచుకో వలసిన నైతికబాధ్యత మొలగొలుకు పండించే నెల్లూరు రైతాంగంమీదకూడా వున్నదని మా అభిప్రాయం

నెల్లూరు పరిశోధనాకేంద్రం చేయవలసిన కృషి, సాధించవలసిన ఫలితాలు ఇంకా ఎన్నోవున్నాయి. మొలగొలుకు నాణ్యత, గుణాలు కలిగిన అధికదిగుబడి వొట్టి రకం తయారుకావలసిన అవసరం వుంది. ఈ విషయంలో ఇప్పటికే కొంత కృషి జరిగింది. మూడు నాలుగురకాలు ప్రయోగాత్మకదశలో వున్నాయి. వాటి ఫలితాలనుబట్టి, వాటిమీద ఇంకాపరిశోధన జరగవలసిన అవసరం వుంది. ఏ మాత్ర గుణమూపోకుండా తక్కువవ్యవధిలో అధిక దిగుబడియిచ్చే వరిరకంగా మొలగొలుకు రూపొందవలసిన అవసరం వుంది. ఇది కాక నెల్లూరుజిల్లా వాతావరణానికి సరిపడే ఇతర రకాల ఉత్పత్తి అవసరంకూడా వుంది. ఈ కృషి నిరంతరం కొనసాగడానికి, నెల్లూరు రైతాంగం ఆప్తమిత్రంగా శ్రేయోదాయినిగా వుండడానికి రిసర్చి స్టేషన్ అభివృద్ధి చెందడం అవసరం దాని అభివృద్ధికి దోహదమియడమంటే, రైతాంగం తమఅభివృద్ధికి తాము పాటు పడడమే అవుతుంది

లక్షలు, కోట్లనిధిని సమకూర్చడం సాధ్యంకానిపని. మొలగొలుకువేసే ప్రతి రైతూ ఎకరాకు ఒకరూపాయ ఇవ్వగలిగితే చాలు; కనీసం ఐదారు లక్షలు వసూలవుతుంది. ఆ ధనంతో రిసర్చిస్టేషనుకు హంగు వస్తుంది. ఎకరాకు రూపాయ అనేది చాల సులభమైన విషయం. నిర్బంధంగా యిచ్చేదికాదు; ప్రభుత్వం వసూలుచేసేదికాదు; రైతులే ఎవరంతటవారు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఇవ్వవలసిన స్వంత పని ఇది. వసూలుకు, నిధిని భద్రపరచ దానికి ఒక సంఘం కావాలి. పట్టుదలగా కృషిచేసే నాయకులు కావాలి. కలెక్టరు, జి. ప. ఛేర్మెను, సమితి అధ్యక్షులు, అభ్యుదయ రైతుసంఘం పక్షంగా నాయుడు దశరథ రామిరెడ్డి వంటి వ్యక్తులు, వై. వి. రెడ్డివంటి అభ్యుదయ కర్షకులు, ఇంకా పుణ్యాత్ములైన ఇతరులతో ఒక కమిటీ ఏర్పడి కృషికి గడంగడం బాగుంటుంది. కమిటీ నిర్మాణానికి ఒక సమావేశం జరగాలి దానిని ఎవరు ఏర్పాటు చేయాలి? జి. ప. ఛేర్మెన్ గోపాలకృష్ణారెడ్డిగారు పిలువగలరా? అభ్యుదయరైతుసంఘం చొరవ తీసుకోగలదా? లేక ఆ భారాన్ని వై. వి. రెడ్డిగారిమీద వేద్దామా? బాధ్యతగల రైతు పెద్దలు సలహా యివ్వడం బాగుంటుంది.

ఐ. ఆర్. 26

ముదురునారు ఫలితాలు

నెల్లూరు వరి పరిశోధనా కేంద్రంలో జులైలో నారుపోసి నవంబరులో కోసిన కొత్త అధికదిగుబడి వరిరకం ఎకరాకు $2\frac{1}{4}$ పుట్ల దామాషాన పండిందని గత వారం వ్రాశాము. అది 20 రోజులకు వేసిన నారు ఫలితం. 20 రోజుల తర్వాత ప్రతి 5 రోజుల గడువుకో 60 రోజుల వయస్సు వరకు నారు నాటడం జరిగింది వాటి ఫలితాలు దిగువ యిస్తున్నాము. ఇందులో ఇవ్వబడిన ఫలితం హెక్టారుకు; హెక్టారు అంటే షుమారు $2\frac{1}{2}$ ఎకరాలు.

నారు వయస్సు (రోజులు)	హెక్టారుకు ఫలితం (కిలోలు)	ఎకరా దామాషాన పు - తూ
20	5047	2-10
25	3111	1-10
30	2885	1-7
35	3111	1-10
40	3513	1-13
45	2910	1-7
50	2467	1-3
55	2096	1-0
60	2908	1-7

ఈ ఫలితాలు ఎగుడు దిగుడుగా వున్నాయి 30, 35 రోజుల నారుకంటే 40 రోజులనారు ఎక్కువ ఫలితాన్నిచ్చింది. కారణం ఆ రెండురోజుల నారు పంటలో తరక ఎక్కువ పోయిందట అంటే గాలి దెబ్బతిన్నదన్నమాట. 45, 50, 55 రోజుల నారుకంటే 60 రోజులనారు ఎక్కువ ఫలితాన్నిచ్చింది. కారణం ఏమిటోమరి! ఏమైనా లేతనారు (20 రోజులనారు) పండినట్లు ముదురునారు పండదనేది స్పష్టం.

అమ్మబడును

నాయుడుపేటలో రైసుమిల్లు, డికాడిగేటరు ఫ్లోరుమిల్లు, రోటరీను విక్రయించబడును.

Advt Box No. 211
C/o Zamin Ryot
Nellore.

పరిశోధనా ఫలితాలు

క్షారభూములలో 36 రోజుల నారు ఎక్కువపంట నిచ్చింది!

క్షార భూములలో వరి బాగా పండుతుంది. నారువయస్సు, ఊడ్చే సమయములపై వరిపంట దిగుబడి ఆధారపడి వుంటుందని 1972 లో కర్నాల్ లోని సెంట్రల్ సాయిల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో జరిపిన పరిశీలనద్వారా తేలింది. ఎక్కువ పంట పండించుటకు నారు మొక్కల వయస్సు ఎంతవుండవలెనో పరిశీలించుటకు చేసిన ప్రయోగములద్వారా 36 రోజుల వయస్సు కలిగిన వరినారును నాటినట్లయితే క్షారభూములలో ఎక్కువపంట పండినట్లు తేలింది.

పైరెండు ప్రయోగములలోను అమ్మోనియం సల్ఫేట్ ద్వారా హెక్టారుకు 160 కి. గ్రా. నత్రజని, సూపర్‌ఫాస్ఫేట్ మరియు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్‌ల ద్వారా హెక్టారుకు 50 కి. గ్రా. భాస్వరము, 50 కి. గ్రా. పొటాష్ మరియు హెక్టారుకు 25 కి. గ్రా. జింక్ సల్ఫేట్ నిచ్చే ఎరువులను నేలకు వేశారు. సగభాగము నత్రజని, పూర్తిగా యితర ఎరువులను నారును ఊడ్చే సమయములో వేశారు. మిగిలిన సగభాగము నత్రజని ఎరువులను రెండుభాగములుగా విడదీసి చేను 3 వారముల, 6 వారముల వయస్సులో వున్నప్పుడు నేలకువేశారు. మొదటిసారి పండించే వరిపంటకు హెక్టారుకు 40 కి. గ్రా. వంతున, తరువాత పంటలకు హెక్టారుకు 40 కి. గ్రా. వంతున జింక్ సల్ఫేట్‌నిచ్చే ఎరువులను ఈ నేలలకు వేయడం జరిగింది.

ఒక్కొక్క కుదురుకు 3 నుండి 4 మొక్కలు వుండునట్లు 15 సెం. మీ.×15 సెం. మీ. దూరము వుండునట్లు నారును ఊడ్చారు. చేనులో ఎల్లప్పుడూ 5 సెం. మీ. నీరు వుండేటట్లు చూశారు. అయితే, నారును ఊడ్చిన 10 రోజులవరకు రెండు, మూడు పర్యాయములు చేనుకు నీరుపెట్టలేదు. 20 రోజులతరువాత, మొదటిసారిగా అమ్మోనియం సల్ఫేట్ ఎరువును మొక్కలపై వెదజల్లుటకుముందు చేనులోని నీటిని తీసి వేశారు. పంట కోతకువచ్చుటకుముందు చేను పొడిగావుండేట్లు చేశారు.

వరిపంటకు సాధారణముగావచ్చే చీడలను, తెగుళ్ళను అరికట్టుటకు బి.హెచ్.సి. పొడిని, కాపర్ ఆక్సీ క్లోరైడ్ మరియు హైడ్రో సైనైడ్‌లను ఎండ్రిన్‌తో కలిపి 3 పర్యాయములు పంటపై చల్లడం జరిగింది.

పై పరిశీలననుసరించి మూడు మాసాలలో ఊడ్చే 24 నుండి 28 రోజుల వయస్సు కలిగిన మొక్కలకు బదులుగా క్షారభూములలో ఊడ్చే మొక్కలవయస్సు 36 రోజులు వున్నట్లయితే ఎక్కువ వరిపంట పండుతుందని తేలింది. అదేవిధముగా వరినారును ఊడ్చుటపై జరిపిన రెండవ పరిశీలన ననుసరించి జూన్ 30 వ తారీఖున నారును ఊడ్చినప్పుడు జూన్ 24 తారీఖున ఊడ్చినప్పటికంటె ఎక్కువ పంట పండినట్లుకూడా కనుగొనబడింది. జూలై 6, 12 తేదీలలో ఊడ్చినప్పుడు తక్కువపంట, జూలై 18 న ఊడ్చినప్పుడు పంట దిగుబడిలో హెక్టారుకు 26 క్వింటాలుల తరుగుదల కనబడింది.

అందువేత ఎక్కువ వయస్సు కలిగిన నారును ఊడ్చుటకోపాటు అన్యంగా మొక్కలను నాటుటద్వారా క్షా భూములలో ఎక్కువ వరిపంటను పండించవచ్చునని పై ప్రయోగముల ద్వారా స్పష్టమౌతుంది. (ఐ. సి. ఎ. ఆర్.)

దేవదాసు

[9వపేజీకొరవ]

సంచలనాత్మకం

కళ్ళుకున్నవుకు నేపథ్యంలో తారస్థాయినందుకున్న ఆడగొంతుకకు రసహృదయం స్పందించక మానదు. బాలసుబ్రమణ్యం పాటలను గురించి ప్రత్యేకించి చెప్పవలసినదేమీ లేకపోయినా, "కలచెదిరింది" అన్న నేపథ్యగీతంలో, దేవదాసు జీవితానికి నిర్వచనం చెప్పిన "జీవితం ఏమిటి?" అన్న పాటలోనూ అతని మాధుర్యశైలిని బాగున్నది. పాటల చిత్రీకరణలో ముఖ్యంగా దేవదాసు విషాదగీతాల చిత్రీకరణలోని "క్రేన్‌షాట్స్" గానీ, "జీవితం ఏమిటి?" పాట ముగింపులో సూర్యోదయం కేవలం స్టూడియో లైట్లతో నే చిత్రీకరించడంగానీ, ఫోటోగ్రాఫర్ స్వామి నైపుణ్యానికి నిదర్శనాలు.

ఇక పాత్రల నటనవిషయంలో అగ్రతాంబూలం కృష్ణది. అతను ఈ పాత్ర నిర్వహణకోసం ఎంత కృషిచేశాడో చిత్రం చూస్తే విశదమౌతుంది. నాగేశ్వరావులాగా చేశాడా అన్నదికాదు ప్రశ్న—కృష్ణ తన స్థాయికి ఎంత పరిపక్వతను సాధించాడా అన్నది. నూటికి నూరుపాళ్ళు జమీందారు బిడ్డలాగా పెంకితనం, ప్రేమ ప్రదర్శించి, నిరాశోపహతుడైన భగ్న ప్రేమికునిగా విషాదాన్ని కురిపించాడు. తరవాత చెప్పుకోవలసినది భగవాన్‌గా సత్యనారాయణ, పార్వతి నాన్నమ్మగా నిర్మల, పార్వతిగా విజయనిర్మల, చంద్రముఖిగా జయంతి, ధర్మన్నగా మిక్కిలినేని, బండివాడుగా కాకరాల, చిన్నపార్వతిగా బేబీ సుమతి విలక్షణమైన పాత్రపోషణ

విజయనిర్మల దర్శకత్వ ప్రతిభకు ఈ చిత్రం మరొక మచ్చుతునక. దేవదాసును పార్వతి గ్రాగుకు మానమని అర్థించేసన్నివేశంలో అది పరాకాష్ఠనందుకున్నది. కానీ జగ్గయ్య వేషధారణ విషయంలోను, కొన్ని పాత్రలకు నటీమణుల ఎన్నికలోను దర్శకురాలుచూపిన అశ్రద్ధ క్షమార్హంకాదు.

ఏది ఏమైనా, ఈ కొత్త "దేవదాసు" తెలుగు చిత్రసీమకు ఒక సంచలనాత్మకమైన కానుక అన్నమాటమాత్రం వాస్తవం.

సోదెలోకి రాలేదు

లేదు భగవాన్‌గా సత్యనారాయణ కొంతవరకు ప్రేక్షకుల దృష్టికి ఆనుతాడు

ఒక ముఖ్యవిషయమేమంటే, కృష్ణ "దేవదాసు" చిత్రం నిర్మిస్తున్నాడనగానే ఆంధ్రదేశంలో ఒక విధమైన అలజడి రేగింది. నాగేశ్వరరావు దేవదాసును ఒక్కసారి స్మరణకు తెచ్చుకున్నారు. ఈనాడు కృష్ణ దేవదాసును, నాగేశ్వరరావు దేవదాసుతో పోల్చుకుంటున్నారు. పోలిక విషయానికొస్తే, నాగేశ్వరరావు దేవదాసు ముందు కృష్ణ దేవదాసు సోదిలోకికూడా రాదు. నటనలో కృష్ణ విజయనిర్మలను, నాగేశ్వరరావు, సావిత్రితో పోల్చుట నాగేశ్వరరావు సావిత్రిని అవమానించుటమే అవుతుంది. ——

సిండికేటు బ్యాంకు ఫోన్ : 28

ఆత్మకూరు - నెల్లూరుజిల్లా,

వేలము నోటీసు

ఈ క్రింద తెలిపినవారు మా బ్యాంకులో నగలు తాకట్టు (కుదువ) పెట్టి అప్పుతీసుకొని ఎన్నిపర్యాయములు నోటీసులిచ్చినను అప్పుచెల్లించి సదరు నగలను విడిపించుకోనందున ఈ నోటీసు యివ్వవలసినది. వారి నగలను వెంటనే విడిపించుకొననిచో తే 27-12-1974 ది సాం॥ 3 గం టలకుగాని, లేదా బ్యాంకు వారికి అనుకూలమైన తేదీన ఇతరమైన ఏలాంటినోటీసును జారీచేయకనే బ్యాంకు ఆవరణములో బహిరంగ వేలములో విక్రయించబడును.

వ. నెం.	లోను నెంబరు తేది	కుదువబెట్టినవారి పేరు అడ్రసు	లోను మొత్తం (రూ॥)
1)	J L 398/71 20-8-1971	శ్రీ యద్దలూరి రమణయ్య, తండ్రి పిచ్చయ్య, కామిరెడ్డిపాడు-మంగుపల్లి (పోస్టు), ఆత్మకూరు తా॥	రూ. పై. 384 - 55
2)	J L 406/71	శ్రీ యద్దల కృష్ణారెడ్డి, తండ్రి కొండారెడ్డి, నాగులపాడు, ఆత్మకూరు తాలూకా.	391 - 00
3)	J L 687/71	శ్రీ యద్దల కృష్ణారెడ్డి, తండ్రి కొండారెడ్డి, నాగులపాడు, ఆత్మకూరు తాలూకా.	243 - 20

ఆత్మకూరు
5-12-1974

సి. రామమోహన్‌రావు
మేనేజరు.

జిల్లా వార్తలు

[5వపేజీకొరవ]

స్కిల్ గేమ్స్ వెంకటగిరిని కూడా దోచుకుంటున్నాయి!

8 తేది పిడేళ్ళబాలిక చనిపోయింది. తగిలినవారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుందన్నారు. ఏమైందో తెలియలేదు.

ఈ వూళ్ళో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వుంది ఇద్దరు ఎం. బి. బి. యస్. డాక్టర్లున్నారు. కలరా రోగులకు ఎంత సేవ చేయడానికైనా వారు సిద్ధమే. కాని మందులు లేవు. పంచాయతీ మందులు సరఫరా చేయగలిగితే తాము చికిత్స చేస్తామన్నారు. పంచాయతీ 'బోర్డు' వూళ్ళోనేవుందికాని; ప్రెసిడెంటుఅందుబాటులో లేడు. అందువల్ల దిక్కు మొక్కు లేదు. రోగులనుబుచ్చికి తీసుకపోవాలి; లేక నెల్లూరుకైనా తరలించాలి ఈవూళ్ళో ఆస్పత్రిపెట్టుకొని, పంచాయతీ పెట్టుకొని మా గ్రహచారం చూడండి అంటారు గ్రామస్తులొకరు!

ఆరోగ్యశాఖ, కలెక్టరుగారు వరికోతలు ప్రారంభంకాకముందే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, తదితర ఆస్పత్రులలో కలరా చికిత్సకు తగిన వసతులు కల్పించడం, మందులు సమకూర్చడం అవసరం.

మినగల్లు సర్పంచ్ కి ప్రజాసన్మానం!

పంచాయితీరాజ్య పరమపద సోపానపటంలో మొట్టమొదటి గడి - సర్పంచ్. సాధారణంగా సేవించుకేకాని సేవలందు కొనుగని పెత్తదారీ అది. పైగా పరిమిత వసతి, ప్రత్యక్షబాధ్యతలుగల్గిన పదవి గనుక అభినందనలమాట దేవుడెరుగ్గానీ, మాటు విమర్శలు శాపనార్థాలు తరచు లభిస్తుంటాయి. అందులోనూ మన పల్లెలు కక్షలతో, వర్గాలతో విరాజిల్లేవి గనుక పదవిబాధ్యత మోసేవాడిదెప్పుడూ కత్తిమీదసామే! ఈ వాతావరణంలో ఒక సర్పంచ్ కి ఆ గ్రామప్రజలు హార్దికంగా సన్మానించారంటే ఆశ్చర్యం కల్గుతుంది.

బుచ్చిసమితి - మినగల్లు సర్పంచ్ శ్రీ సుబ్బారెడ్డిని 8 తేది గ్రామస్థులు సంబరంగా సన్మానించారు, బ్రహ్మాండంగా ప్రశంసించారు, వద్యాల పన్నిటి జల్లులో తలమునకలు చేశారు.

మినగల్లులో కొట్లాటల శకం అంతరించింది; కక్షలు అంతర్థానమయ్యాయి. ఇప్పుడు సర్పంచ్ సుబ్బారెడ్డి గ్రామానికి దిక్సూచి అయ్యాడు. ఆయనసలహా గ్రామస్తులందరికీ శిరోధార్యంగావుంది. సంతోషించాల్సిన వరి జా మమిది. సుబ్బారెడ్డి ఆ గ్రామానికి 'మకుటంలేని రాజే!' ఆయన హయాంలో బుచ్చి-మినగల్లురోడ్డు బాగుపడింది. లక్షా 40 వేలకు హైస్కూలు భవనం, 10 వేలతో పంచాయితీ భవనం ఏర్పడ్డాయి. మంచినీళ్ళకు కటకటలాడే కొత్తవంగల్లుకు సుబ్బారెడ్డి అపరభగీరథుడయ్యాడు! పైవారి సహకారంతో 70 వేలు సేకరించి, కొండమీద తొట్టికట్టి గ్రామానికి, హరిజనవాడకు మంచినీళ్ళు దూస్తున్నాడు. ఈ నాలుగేళ్ళలో పంచాయితీలో దాదాపు 3 లక్షల రూపాయల పన్ను జరిపించాడు ఇటీవల హరిజనులు కరెంటు మోటారుతో పొలాలు సాగుచేసుకోడానికి ప్రభుత్వం 3 వేలు మంజూరుచేస్తే, సుబ్బారెడ్డి మరొక 3 వేలు విరాళమిచ్చాడు.

మరి సుబ్బారెడ్డిని గ్రామస్థులు సన్మానించారంటే అతిశయోక్తి ఏముంది? సన్మానసభకు బి. డి. ఓ. శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షించారు గ్రామమునసబు కె. మల్లారెడ్డి, సమితి విస్తరణాధికారి ఎం. రామమూర్తి, హైస్కూలు హెడ్మాస్టరు దేవీప్రసాద్, బి. కొండారెడ్డి వగైరాలు సన్మానితుణ్ణి ప్రశంసించారు. అన్నారెడ్డిపాళెం సర్పంచ్ శ్రీ పి. దశరథరామరెడ్డి-సుబ్బారెడ్డిని ప్రోత్సహిస్తున్న శ్రీ ఆల్లూరు రామరెడ్డి అదృశ్య అసదృశ హస్తాన్ని వినుతించారు

సుబ్బారెడ్డి సన్మానానికి కృతజ్ఞత చెప్తూ-టీచిరేటిసెంటర్, ప్రాథమికపాఠశాలాభవన నిర్మాణం చేపట్టామన్నాడు. సుబ్బారెడ్డి విద్యాధికుడు, సంస్కారి. ప్రతి గ్రామానికి ఇట్లాంటి సర్పంచ్ దొరికితే మన దేశం బాగుపడిపోదూ?

గూడూరు పట్టప్రదానం

పట్టప్రదానం అంటే-హైదరాబాదునుంచి మంత్రులు గింత్రులు దిగుమతైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని జరిపించే పట్టాల పంపకమనే బృహత్కార్యకమం కాదు. ఈ సువిశాలదేశంలో నిరుద్యోగులుగా జీవించడానికి అర్హతకల్గించే 'డిగ్రీ' అనే ఒకానొక కాగితాన్ని బహూకరించే తతంగం. గూడూరు కాలేజిలో సదరు సంబరం 2 తేది జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు చేతిమీదుగా జరిగింది; 86 మంది డిగ్రీలు తీసుకున్నారు ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. గోపాలరావు అధ్యక్షించింది, కాలేజి అభ్యున్నతికి దోహదం చిన రాజేరిన్గును జరిపించారు గూడూరు సబ్ కలెక్టరు శ్రీ వి. దానం విద్యార్థులను నీతిబోధచేశారు.

విద్యార్థులు, అధ్యాపకుల సౌకర్యార్థం బస్సు వేయిస్తామని కలెక్టరుహామీ ఇచ్చారు. కాలేజి బసిరేసినట్లు ఊరికి దూరంగా వుంది. బస్సు చాలా అవసరం. గూడూర్లో కలెక్టరుహామీ నెరవేర్తే, తర్వాత నెల్లూరు డి. కె. కాలేజికూడా ఆ హక్కును క్లెయిమ్ చేయవచ్చు

పాపిరెడ్డిపాళెం-బస్సు ఆందోళన

నెల్లూరు-మాసర్లపాళెం బస్సు పదిసార్లు పాపిరెడ్డిపాళానికి రావల్సివుంటే ముక్కీమూల్గి ఒక్కసారిమాత్రం వస్తుందట. ఊరికి మెయిన్ రోడ్డుకు హెచ్చుతక్కువలొక ఒకటిన్నర మైలుంటుంది వర్షాకాలం రాత్రిళ్ళు ప్రయాణీకులు చాలాఇబ్బంది పడుతున్నారని ఒక గ్రామస్థుడువ్రాస్తున్నాడు. ఆ మధ్య ఒక నిండుగర్భవతి బస్సుకోసం ఊర్లో కాచుకునివుండి, రాకపోగా రోడ్డుదాకా నడచి, క్రిక్కిరిసిన ఈ దారు-ఈపూరు బస్సు ఎక్కి, మధ్యలోనే ప్రసవించడం జరిగిందట. ఈ 'ప్రసూతిబస్సు' లను ఆరికట్టేమార్గం లేదా అంటున్నాడా గ్రామస్థుడు. ఏమంటారు ఆర్. టి. ఓ. గారూ?

వెంకటగిరిలో స్కిల్ గేమ్స్

'మురళీ ఎంటర్ టెయిన్ మెంట్సు అండ్ రిక్రియేషన్ సెంటరు' పేరుతో జూదరాక్షసి స్వైరవిహారం చేస్తున్నది. స్కిల్ గేమ్సు, అర్ధనగ్న దేహాలతో డాన్సులు యువకులను నాశనం చేసేస్తున్నవి. ఇటీవల ఒక యువకుడు ఎగవులకని డబ్బు తెచ్చుకొని ఈ జూదశాలకు ధారపోసి, ఆత్మహత్యకు పాల్పడబోగా, ఎవరో రక్షించారట. ఈ విధంగా నాశనమవుతున్న యువకులు కోకొల్లలు. ఎంటర్ టెయిన్ మెంట్సు పేరుతో ఈ విధంగా కొల్లగొడుతుంటే, స్థానిక నాయకులెవరూ నోరుమెదపకుండడం, దానిని ఎత్తివేయించుటకు ప్రయత్నించకుండడం గర్హనీయమే అవుతుంది అసలు ఈ క్లబ్ ను మొదలు పెట్టడానికి అనుమతినివ్వడాన్ని జ్జి, ఈ జూదశాలతో స్థానికులకు సంబంధముందని, వారి అనురాతోనే యిది జరుగుతున్నదని అంటారు ఇది మరీ ఘోరమైన విషయం. కలెక్టరుగారైనా దీనిని రద్దు చేయించాలి!

ముత్తుకూరు రోడ్డు

"ముత్తుకూరురోడ్డు కరతుమ్మచెట్లను గూర్చి నెలక్రితం నేను వ్రాసినదానిని మీరు ప్రకటించారు నెలతర్వాత మళ్ళీ ఆరోడ్డున ప్రయాణిస్తే ఆ చెట్లు అట్లనే వున్నాయి. ఆర్ అండ్ బి శాఖ ఆ విషయమే పట్టినట్లులేదు. ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేయడమే ప్రజాప్రభుత్వ లక్షణమా? ఈ చిన్న విషయాన్నిగూర్చి మరలా వ్రాయవలసి వచ్చినందుకు విచారంగావుంది" -అంటున్నాడు శ్రీ ఎ. ఆర్. శాస్త్రి.

ఆర్-అండ్-బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగారు చాలా ఒత్తిడి తమైన అధికారి అంటారు పత్రికలో మీరు వ్రాసిన దానిని ఆయన చూచి వుండడనుకుంటాము.

పూడిపర్తి పార్టీలు

వివాదాలు, మర్దనలు ఎక్కువవుతున్నవి పోలీస్ వారాలనుసుంటే ఏర్పాటు చేయవచ్చు ఎస్. పి. గారైనా స్వయంగా జోక్యం కల్గించుకొని రాజీకి ప్రయత్నించడం బాగుంటుంది.

దాశరథీ

(8వ పేజీ కొరవ)

దాశరథిగారి పద్యాలు చదువుతుంటే హంసారైన ముషాయిరాలో కూర్చున్నట్టే ఉంటుంది. తెలుగులో ఏ కవితాప్రక్రియలోనైనా అవలీలగా అవోకగా ప్రయోగాలు చేసి మెప్పించగల ప్రౌఢ.

'తిమిరంతో సమరం' గ్రంథసమీక్షలో ఈపత్రికలోనే జస్టిస్ ఒ. చిన్నపరెడ్డిగారి వాక్యాలు పేర్కొనదగినవి: "నియంతల మీద, నియంతృత్వంమీద, హింసమీద, హింసావాదులమీద, నల్లదొంగలమీద, కపట సన్యాసులమీద, తుచ్ఛరాజకీయవాదులమీద, మాటలుతగలమీద, అనత్య ప్రమాణాలమీద, సంకుచితభావాలమీద అజ్ఞానంమీద, పెన్నేగమ్మగా తిమిరంతో సమరానికి దిగాడు. కాని ఈ సమరంలో పెన్ను జేబులో పెట్టి, గన్ను చేపట్టడానికి సిద్ధమేనని వ్యక్తపరిచాడు. దాశరథి నాటికీ నేటికీ చైతన్యసారథి".

నెల్లూరు దివ్యజ్ఞాన సమాజం

(5వపేజీకొరవ)

ఉన్నాడు. ఉత్కృష్ట దీర్ఘమైన సేవాజీవితం గల దివ్యజ్ఞాన సామాజికులలో మూడవ వాడుగా వస్తాడు. మరణం 1937'.

రంగారెడ్డి రచించిన వ్యాసం ఒకటి 'రిమినిసెన్స్ ఆఫ్ కల్నల్ హెచ్. యస్. ఆల్కాట్' (1932) అనే సంకలన గ్రంథంలో లభిస్తుంది దాని శీర్షిక 'కల్నల్ ఆల్కాట్ యాజ్ ఏగ్రేట్ మెస్మరిస్ట్'. ఈ వ్యాసంలోని విషయాలు ఆల్కాట్, స్వామి ట్యూల నెల్లూరు సందర్శనానికి సంబంధించినవి. నెల్లూరులో ఒక 'థియోసాఫికల్ లాడ్జ్'ని ఏర్పాటు చేసేందుకువచ్చి మూడు రోజులుండి పోయిన సందర్భంలో. సలభై మంది ఈ సమాజ సభ్యులయ్యారని పేర్కొంటాడు. వారిలో తానూ ఒకడు. మొదటిరోజున (మే 6) ఆల్కాట్ 'మెస్మరిజం' గురించి ఉపన్యసించినప్పుడు, అదే ఋజువు చేసి చూపవలసిందిగా ఈ సభ్యులు కోరారు. పదిహేను మొదలు ఇరవైమంది దాకా ఉన్న ఈ పెద్దమనుషులను అర్ధచంద్రాకారంగా నిలబెట్టి, ప్రతి ఒక్కరి ముఖాన తన చేతితో కొన్ని సంజ్ఞలు చేశారు. అందరినీ కళ్ళుమూసుకోమన్నాడు. ప్రయత్నించినా కళ్ళు తెరువబడవని చెప్పాడు. ముగ్గురు తప్ప తక్కినవారంతా కళ్ళు తెరిచారు. ఈ ముగ్గురిలో ఒకరు జిల్లాకోర్టువకీలు, ఇంకొకరు అసిస్టెంటు సర్జను, మూడవవాడు డిస్ట్రిక్టు మున్సిఫు పుత్రరత్నం. వీరు ముగ్గురూ అతి సెన్సిటివ్ వ్యక్తులనిచెప్పి, తనకుమారుణ్ణి మరరోజు రాత్రి వెంటబెట్టుకురమ్మని డిస్ట్రిక్టుమున్సిఫుతో చెప్పిపంపాడు. అయితే అతనితల్లి భయపడి కొడుకును మళ్ళీ పంపించలేదట. మోకాళ్ళనొప్పి అని మొరపెట్టుకున్న అసిస్టెంటు సర్జను మోకాళ్ళనుతాకి కొన్ని సంజ్ఞలు చేసే సరికి నొప్పి అంతర్థానమయిందట. వకీలు ఒంటిమీద మరికొన్ని సంజ్ఞలు చేసేటప్పటికి, ఆయన తనకాళ్లను కదపలేకనే పోయాడట. ముఖాన అర్థా చేయడంతో, ఆయనకు తనపేరే గుర్తు రాలేదట.

దివ్యజ్ఞాన సమాజసభ్యులు మన సంఘంలో ఏశ్రేణికి చెందినవారో, ఏ కారణాలవల్ల సభ్యత్వం పొందారో తెలుసుకోవడం కష్టంకాదు. తాతకు దగ్గులునేర్పిన చందంగా హిందూ మత ధర్మాన్ని కొత్తసీసాల్లోనింపి హిందువులచేత పెట్టడం 'మహాత్ములు' "దివ్యసందేశాలు" వగైరా అభౌతవిషయాలను చెప్పడం వగైరా, ఇంగ్లీషు విద్యావంతులైన హిందువుల ప్రాణానికి సగిందినట్లు వుండేవి. తమ రాజకీయ పరాధీనతను మరిపింపజేసే ఆధ్యాత్మికౌన్నత్య ప్రస్తావనలువీరిని ఆకట్టుకునేవి "థియొసాఫిస్టు చెప్పినట్లు మన ఓల్డు కస్టమ్సు అన్నిటికి ఏదో ఒహ ప్రయోజనం ఆలోచించే మనవాళ్ళు యేర్పరిచారు'- అని గిరీశం ఉవాచ. ఆ 'ఓల్డు కస్టమ్సు'ను తెల్లవాళ్ళే పొగుడుతూంటే, మనవాళ్ళకు అందలమెక్కినంత సంబరం కలగడంలో ఆశ్చర్యంలేదు. బెంగాలులో ఆంగ్ల విద్యావంతులలో రామకృష్ణ పరమహంసకు పాదాక్రాంతులు కావడంకూడా ఇట్లాటి మనస్థితికే సూచన.

థియోసాఫిస్టులతో నెల్లూరికి ఇలాగా ఈ విధంగా ప్రారంభమైంది. ఇది ఒక ఉద్యమం. నిలువనీరు కదిలబారింది. కొత్త ఉత్తేజం కలిగింది. తమ దేశం తాలూకు గత వైభవం ఈ ద్వారానైనా ప్రత్యక్షం కానాగింది. దేశభక్తి అనే సమిత్రణంలో ఇదీ ఒక భాగమే.

కల్నల్ ఆల్కాట్ తన "ఓల్డ్ డైరీ లీవ్స్" ఫోర్తుసిరీజ్ (1887-1892) లో నెల్లూరికి సంబంధించిన మరొకమాట రాసిపెట్టాడు. 'థియోసాఫిస్టు' సంచిక ఒకదానిలో, భారతదేశంలో తమ సమాజ ప్రచారకృషికి ఎవరు ముందుకు వస్తారంటూ తానొక వ్యాసం రాయగా, నెల్లూరులో యఫ్. టి. యస్. (దివ్యజ్ఞాన సమాజంలో ఫెలో-సభ్యుడు) అయివున్న బి. కోటయ్య అనేవ్యక్తి తాను నడుముకట్టి ముందుకు వచ్చారట. సమాజశాఖలన్నింటి పైనీ ఇన్ స్పెక్టరుగా అతనిని నియోగించడం జరిగింది. ఈ బి. కోటయ్య గురించి వైనం తెలియదు.

దివ్యజ్ఞానసమాజం అడయారులోని మర్రిచెట్టు అయితే, వానికొమ్మలన్నీ ఊడలు. దేనికీ స్వతంత్ర ప్రతిపత్తి లేదన్నమాట. అయినా అవి పదికాలాలపాటు వుండిపోయాయి. ఈలోపల కాంగ్రెసు పుట్టుకొచ్చింది. రాజకీయ సంరంభం మొదలైంది. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో బిసెంటమ్మ కాంగ్రెసు రాజకీయాలలోకి దొరదారి "హోమ్ రూల్" ఉద్యమాన్ని ప్రారంభించేసరికి, దేశంలో దివ్యజ్ఞాన సమాజానికి ఏర్పడివున్న శాఖలన్నీ ఒక్కమారు ప్రకంపించసాగాయి. మతభావ సంచలనం ఈవిధంగా రాజకీయమహోద్యమానికి పట్టిపూర్వరంగంగా నిలవడమేగాక దానిలో తానొక అంతర్వాహినిగా చేరిపోయింది. పాలితులకు తమ మతమూ రాజకీయమే!

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రు 20-00
6 మాసములకు	రు 11-00
విడిప్రతి	0-40

క్రిస్టమస్ పండుగకు, అన్ని శుభకార్యములకు
అనేక క్రొత్తరకములు వచ్చియున్నవి.
అన్నియు తగ్గిన రేటుకు యిచ్చుచున్నాము.
విచ్చేయండి
ఫోను : 890
శ్రీ వరలక్ష్మి క్లాత్ షోరూం
ట్రంకురోడ్డు - నెల్లూరు.
డీలర్లు
బిన్నీ, మెట్టూరు.

ENCOTRONIX

(Electronics Division of Engineers' Co-op. Society Ltd.,)

PALGHAT - KERALA STATE

Proudly announce the appointment of

M/s. Weber Electric Pvt. Ltd.,

(Consulting Engineers, Electrical Contractors, Selling Agents, and Manufacturers of Distribution Transformers)

Aurobindo Nagar - Opp. Dist. Court,

NELLORE-3.

As distributors for their

Fully Automatic Transistorized Voltage Stabilizers and Transistorized Emergency Lighting Systems

Trade Enquiries may be Sent to the distributors.

Install voltage stabilizers and Protect your valuable and costly Refrigerators and Air Conditioners.

కాలం గడచినా కరగిపోని
మధురాతి మధురస్మృతులు
కావాలనుకుంటున్నారా?
మీ రూపం తరతరాలు
నిల్చిపోవాలని కోరుకుంటున్నారా?

ఐతే వెంటనే...
వెన్వెంటనే విచ్చేయండి—

★

విజయ స్టూడియో

(రైల్వేస్టేషన్ సమీపం)

ముత్యాలపేట- గూడూరు

★

కలర్ ఫినిషింగ్, ఎన్లార్జ్‌మెంట్లు,
పెళ్ళిఫోటోలు, ప్లామ్, గ్రూపు ఫోటోలు,
రీల్ ఫిల్మ్ ప్రింటింగులు,
—అవి ఇవి అని ఎందుకు? అన్నీ;
మీరు కోరినవన్నీ అందిస్తాము.

★

ప్రారంభం
1974 డిసంబర్ 16

10% తగ్గింపు

అన్నిరకాల వస్త్రాలమీద

క్రిస్టమస్, సంక్రాంతి

పండుగల సందర్భంగా

15-12-74 నుండి 15-1-75 వరకు

★

ఈ అవకాశమును
మా మిత్రులు, అభిమానులు,
యెల్లరు
వినియోగించుకోవలసిందిగా
కోరుచున్నాము.

కామధేను శిల్క్ హౌస్

చిన్నబజారు :::: నెల్లూరు.

Tel : 346



Join "Wills Flake" Cigarette "Best Slogan" Contest !

Win Madras Cricket Test Match Admission Ticket !!

No Entry Fee !!!

ALL YOU HAVE TO DO:

Write an original slogan for popular **"Wills Flake Filter"** Cigarette and send to any of the sponsor's address given below. Each entry should be accompanied by two empty packets of **"Wills Flake Filter"** Cigarettes.

Prize winning entry or entries will be awarded one admission ticket each for the Fourth Cricket Test Match between West Indies V/s India to be played in Madras from 11th January, 1975.

Last date: 25th December, 1974.

SPONSORS

1. M/s: BOMBAY TRADING CORPORATION, 18/555 BIG BAZAAR, NELLORE.
2. M/s. R. V. Narasimhiah, Minchin Street, Kurnool.
3. M/s. G. Sreeramulu Chetty & Sons, Cigarette Merchants, Subhas Road, Anantapur.

Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.